


# అక్షరకలం

epaper. aksharakalam. com

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 48 | 29-04-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# ఫ్యూచర్ కోసమే...
# సిటీ నిర్మాణం

- ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక
- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి
- సీఎం రేవంత్ శంకుస్థాపన





2

ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు.



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

డాలర్ కాస్త బలపడడం, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వంటి కారణాలతో మంగళవారం బంగారం ధర తగ్గుదల నమోదు చేసింది. భౌగోళిక, అంతర్జాతీయ రాజకీయ కారణాలతో కాస్త హెచ్చుతగ్గులకు లోనవు తోంది. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగా రం ధర రూ.710 మేర తగ్గుదల నమోదు చేసింది.

2



## డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు.

2




## ఇలాగైతే విమానాలను నడపలేం

విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకో వాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది.

2



## లొంగిపోయిన మావోలకు పునరావాసం

రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి.

వార్త 2లో

## సిక్కిం ఆవిర్భావ దినోత్సవం

### పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని



నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు.

వార్త 2లో

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

## రాష్ట్రంలో సమృద్ధిగా పెట్రోల్, డీజిల్ నిల్వలు

### అనవసర భయాందోళనలకు గురి కావద్దు

### పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రనీలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 27 వ తేదీన డిమాండ్ ను మించి పెట్రోల్ , డీజిల్ లను 29,939 కిలో లీటర్లు సరఫరా చేసినట్లు వివరించారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్లు డీజిల్ కు డిమాండ్ ఉండేదని ఆయన తెలిపారు. కానీ 27 వ తేదీన 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్ ను వాహనదారులకు సరఫరా చేసినట్లు తెలిపారు. సరఫరాను క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల



ప్రతినిధులతో రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అపోహలతో పెట్రోల్, డీజిల్ ను నిల్వచేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సూచించారు.

## 42 శాతంతో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలు

### రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్,



రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు

## సిసి కెమెరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

### అలాంటి పోలీస్ అధికారులను వదలం

### మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

డాలర్ కాస్త బలపడడం, గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ తగ్గడం వంటి కారణాలతో మంగళవారం బంగారం ధర తగ్గుదల నమోదు చేసింది. భౌగోళిక, అంతర్జాతీయ రాజకీయ కారణాలతో కాస్త హెచ్చుతగ్గులకు లోనవుతోంది. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.710 మేర తగ్గుదల నమోదు చేసింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,250గా ఉంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే రూ.650 మేర తగ్గింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,150గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,40,400గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. కిలోకు 4 వేల రూపాయల మేర తగ్గాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2.6 లక్షలుగా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2.65 లక్షలుగా, బెంగళూరులో రూ.2.60 లక్షలుగా ఉంది.

# డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

## నేడు జైలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరపున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. ఎపికి చెందిన ఓ ఎంపి కూడా దొరికినా స్టేషన్ బెయిల్‌తో బయటకు వచ్చారు.

# ఇలాగైతే విమానాలను నడపలేం

## విమాన ఇంధన ధరలను అదుపు చేయండి

## వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి

## కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరపున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ ) భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది. ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యుయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

# లొంగిపోయిన మావోలకు పునరావాసం

## పర్యాటక శాఖలో గిరిదర్శక్ గైడ్లుగా శిక్షణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా కర్రెగుట్టలు, భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన ప్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించాయి. దీంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాల ఎదుట భారీగా మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం.. వారిని గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

# ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం


## ఉగ్రవాదానికి ఊతమిచ్చే దేశాలను తిప్పికొట్టాలి

## షాంఘై సహకార రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

# సిక్కిం ఆవిర్భావ దినోత్సవం



పిల్లలతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని







న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

# వివాదంలో అషురెడ్డి వ్యవహారం

## పెళ్లిపేరుతో ధర్మేంద్ర నుంచి రూ. 9.83 కోట్లు వసూళ్లు

## ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు

## హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన అషురెడ్డి

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

బిగ్ బాస్ ఫేమ్, ప్రముఖ సినీనటి అషురెడ్డి చుట్టూ వివాదాలు ముదురుతున్నాయి. పెళ్లి పేరుతో తనను, తన కుటుంబాన్ని నమ్మించి దాదాపు రూ. 9.83 కోట్లు మోసం చేసిందంటూ బాధితుడు ధర్మేంద్ర కుటుంబం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ అషురెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బాధితుడు ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఈ కేసులోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. అషురెడ్డి, ధర్మేంద్ర వివాహం చేసుకోవాలని అనుకున్నారని



వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి వద్దకు వెళ్లి ఇరు కుటుంబాలు జాతకాలు కూడా చూపించాయని ప్రచారం జరుగుతోంది. పెళ్లి సాకుతో అషురెడ్డి తన వద్ద నుంచి సుమారు రూ. 9.83 కోట్లు వసూలు చేసిందని ధర్మేంద్ర ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, ఆమె సోదరి దివ్యారెడ్డికి కూడా రూ. 50 లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లికి అన్ని సిద్ధమవుతున్న తరుణంలో అషురెడ్డి అకస్మాత్తుగా ధర్మేంద్రను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు సమాచారం. అషురెడ్డి తనను మానసికంగా, ఆర్థికంగా వేధించిందని బాధితుడు ధర్మేంద్ర పేర్కొన్నారు. అషురెడ్డి అవసరాల కోసం తాను పలు బ్యాంకుల నుంచి లోన్‌లు తీసుకుని మరీ ఖర్చు చేశానని తెలిపారు. ఇప్పుడు ఆ లోన్‌లు తీర్చలేక ఇబ్బంది పడుతున్నానని ధర్మేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే, తనపై తిరిగి కేసు పెడతానని లేదా ఆత్మహత్య చేసుకుంటానని అషురెడ్డి బెదిరిస్తోందని ఆయన ఫిర్యాదులో తెలిపారు. తన బాయ్‌ఫ్రెండ్ జయంత్‌తో కలిసి అషురెడ్డి ఈ డ్రామా ఆడిందని, తనను మోసం చేసిందని బాధితుడు వాపోతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అషురెడ్డి కుటుంబంపై పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నేరానికి పాల్పడటం వంటి సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. అయితే తనపై వస్తున్న ఆరోపణలను అషురెడ్డి తోసిపుచ్చారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన వెర్షన్ తీసుకోకుండానే పోలీసులు ఏకపక్షంగా కేసు నమోదు చేశారని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. తనపై నమోదైన కేసులో వాస్తవం లేదని, కాబట్టి ఆ కేసును వెంటనే కొట్టివేయాలని ఆమె కోర్టును వేడుకున్నారు. ఈ కేసు ఇప్పుడు న్యాయస్థానం పరిధిలో ఉంది. రెండు నెలల క్రితమే ఫిర్యాదు చేసినా, ఇప్పుడు ఈ వ్యవహారం వెలుగులోకి రావడం చర్చనీయాంశమైంది. అషురెడ్డి పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

## ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక

## 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం

## ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది

## అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్

## మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ

## గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి


## ప్రజాప్రతినధులు సిటీ కోసం కృషి చేయాలి

## మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్

## ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్ఆర్ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం



జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌ను కలిసిన టి డబ్లు జె ఎఫ్ బృందం"



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,28)

నారాయణపేట జిల్లా కొత్త జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీహెచ్. ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి డబ్బులు జె ఎఫ్) నారాయణపేట జిల్లా నాయకులు. ఈ క్రమంలో వారు కలెక్టర్‌కు పూల మొక్కను సమర్పించి, జిల్లా పాలన--పత్రికస్వేచ్ఛ మధ్య మరింత సహకారం, సమీపంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా టి డబ్బులు జె ఎఫ్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను నేతృత్వంలో కోటకొండ సలీం, జంషీర్, సయ్యద్ మైనొద్దీన్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రియాంక జిల్లాలో పాలన ప్రజలకు మరింత సమీపంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని టి డబ్బులు జె ఎఫ్ బృందం తెలిపింది.

## వడ్ల లోడుతో వెళ్తున్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు....

- 15 మంది ప్రయాణికులకు గాయాలు...

- బస్సును అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం...

- ముగ్గురు పరిస్థితి విషమం....





మెదక్ /కొల్చారం, ఏప్రిల్ 28( అక్షరకలం):-

ముందు వెళ్తున్న వడ్ల లోడు లారీని వెనుక వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ఈ సంఘటన మంగళవారం కొల్చారంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన కొల్చారంలో మూతబడిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద మధ్యాహ్నం జరిగింది. బోధన్ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు సికింద్రాబాద్ నుంచి బోధన్ వెళుతుండగా మార్గమధ్యలో కొల్చారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు సమీపంలో ఎదురుగా వెళ్తున్న వడ్ల లోడు లారీని వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న మెదక్ ఎల్లారెడ్డి బోధన్ ప్రాంతాలకు చెందిన 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉంది. నాలుగు 108 వాహనాల సహాయంతో క్షతగాత్రులను మెదక్ జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపారు. ఈ బస్సులో కండక్టర్ లేకపోవడం ఆ డ్రైవర్ కండక్టర్గా డ్రైవర్గా విధులు నిర్వహిస్తూ బస్సును అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మందమర్రి, ఏప్రిల్ 28 అక్షర కలం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పునాదులు ఉన్నవారు గోడలు కట్టాలని, గోడల వరకు కట్టిన వారు పైకప్పు వేయుటకు, పైకప్పు వేసిన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసి, బిల్లులు పొందాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సవ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## చిర్రకుంటలో బోర్ వెల్స్ పనులు ప్రారంభం

మందమర్రి, ఏప్రిల్ 28 అక్షర కలం:



మండలంలోని చిర్రకుంట గ్రామంలో మంగళవారం గ్రామానికి మంజూరైన రెండు బోర్ వెల్స్ పనులను గ్రామ సర్పంచ్ రాంటెంకి శ్రీలత - తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్పందించి గ్రామానికి రెండు బోర్ వెల్స్ మంజూరు చేయడం జరిగిందని, మంత్రి వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మిషన్ భగీరథ పేరుతో పైపులైన్ లు వేసినారే తప్ప, నీళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పల్లెల్లో ఎంపీ ల్యాండ్స్ నిధుల నుండి, విశాఖ చారిటబుల్ ట్రస్ట్ నుండి వేసిన బోర్ వెల్స్ తప్ప పది సంవత్సరాలలో ఒక బోర్ వెల్ వేసిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల పేదల ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ, పంచాయతీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్, సంపత్ రావు, సుధాకర్, సాయి, రమేష్, రాజేందర్, రాజశేఖర్, శ్యామెందర్ లు పాల్గొన్నారు.

# జీసస్ క్రైస్ట్ చూపిన మార్గంలో పయనించాలి

**రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**పట్టణంలో బేతస్థ మినిస్ట్రీస్ చర్చి నిర్మాణ పనులకు భూమి పూజ**

మందమర్రి, ఏప్రిల్ 28 అక్షర కలం:



జీసస్ క్రైస్ట్ తన బోధనలో క్రమశిక్షణ, సేవా భావం, పేదవారి పట్ల స్నేహంగా ఉండాలని చెప్పే వాళ్లు ఆయన చూపిన మార్గంలో పయనించాలని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో గల బేతస్థ మినిస్ట్రీస్ చర్చ్ నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బేతస్థ జెండాను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ జైపాల్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మంత్రి వివేక్ మాట్లాడుతూ, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోకుండా వారికి ప్రేమను పంచుతూ, ఆప్యాయంగా మెలగాలని సూచించారు. మిషనరీస్ పాఠశాలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణ, సేవా భావం కలిగి ఉంటారని తెలిపారు. మందమర్రిలో 1/70 ఏజెన్సీ యాక్ట్ ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. పట్టణ మున్సిపాలిటీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అదే విధంగా రెండు స్మశాన వాటికలు, క్రిమిటోరియం, ఖబరస్తాన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, మినిస్ట్రీస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి బకాయిల వసూలకై పోరాటం మరింత ఉధృతం

**ఆర్థిక లేమి నుండి సింగరేణిని గట్టెక్కించాలి**

**లేనిపక్షంలో భవిష్యత్తులో బిఐఎఫ్ఆర్ లోకి సింగరేణి**

**ఎస్సిఈయు (సిఐటియు) ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ ముట్టడి**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28:

సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలను చెల్లించకుంటే పోరాటాన్ని మరింత ఉధృతంగా నిర్వహిస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ స్పష్టం చేశారు. సింగరేణికి విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన సుమారు 46 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో



మంగళవారం హైదరాబాద్ లోని విద్యుత్ సౌద వద్ద పెద్ద ఎత్తున నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక సంఘం అనేది కార్మిక సమస్యల పైన కాకుండా సంస్థను బతికించుకోవడానికి సైతం పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణకు కొంగుబంగారంగా కొనసాగుతున్న సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను చెల్లింపులు చేయకుంటే బకాయిలు పడ్డ విద్యుత్ సంస్థలకు బొగ్గు, జైపూర్ ఎస్టిపిపి ప్లాంట్ నుండి ఉత్పత్తి అయిన విద్యుత్ ను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి, లాభాలు వచ్చినప్పుడు బోనంజాలు అని ప్రకటించిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, కళ్ళు తెరిచి ఆర్థిక లేమి నుండి సింగరేణిని గట్టెక్కించాలని, లేదంటే భవిష్యత్తులో బిఐఎఫ్ఆర్ లోకి వెళ్లే ప్రమాదం ఉన్నదన్నారు. ప్రభుత్వ పాలకులు సింగరేణికి ఎక్కువ లాభాలు చూపుతూ, లాభాల నుండి సంస్థ అభివృద్ధి పేరిట వేల కోట్ల రూపాయలు పక్కకు పెడుతున్నామని గొప్పలు చెబుతూ, పూర్తిస్థాయిలో డబ్బులను వాడుకుంటూ, సంస్థ ఉద్యోగుల జీతాల చెల్లింపు కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతుంటే పట్టించుకోక, కనీసం అసెంబ్లీలో బకాయిలపై మాట్లాడకుండా చిన్న చూపు చూడడం ఏ విధంగా సరైనదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి బకాయిలు విడుదల చేయకుంటే ప్రజా పాలకుల ఇళ్లను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జెన్ కో సిఎండి వినతి పత్రం అందజేసి, పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ఈవిషయంపై పూర్తి సానుకూలత వ్యక్తం చేస్తూ, నిజానికి సింగరేణి బకాయిలు ఇవ్వాలని ఉన్న తమకు రావాల్సిన బకాయిలు రాకపోవడం వలన ఇబ్బంది అనిపిస్తుందని, ఈ ఆందోళనలో న్యాయం ఉన్నదన్నారు. ఈ విషయాన్ని యూనియన్ పోరాటాన్ని ఎనర్జీ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్తామని, ప్రతినెల కొద్దిమేర చెల్లించుకుంటూ పోయేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బొగ్గు లో నాణ్యత పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు భూపాల్, అధ్యక్షుడు మంద నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, ప్రచార కార్యదర్శి మెండే శ్రీనివాస్, సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలా బ్రాంచ్ అధ్యక్షులు, కార్యదర్శులు, మందమర్రి ఏరియా అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు దెబ్బటి శ్రీనివాస్, లింగాల సత్యనారాయణ, నామాని సురేష్, ఆర్గనైజర్ చైతన్య రెడ్డి, బ్రాంచ్ కమిటీ సభ్యులు బద్రి ఆదర్శ్, నాగవల్లి శ్రీధర్, రాగుల శ్రీనివాస్, చీకటి వంశీ, జుట్టు అజయ్, పెరుగు నవీన్, గజ్జల సత్యనారాయణ, పెరుగు నవీన్, శరన్, నారా రాజశేఖర్, సోషల్ మీడియా బాధ్యులు కలవల శ్రీనివాస్ భేతి భరత్ లు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియా స్టోర్స్ బ్యాటరీ దొంగల పట్టివేత

మందమర్రి, ఏప్రిల్ 28 అక్షర కలం:



సింగరేణి ఏరియాలోని ఏరియా స్టోర్స్ లో ఏప్రిల్ 20న జరిగిన బ్యాటరీల దొంగతనం కేసులో దొంగలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని మందమర్రి సిఐ పర్సా రమేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ రమేష్ మాట్లాడుతూ, ఏప్రిల్ 20న సింగరేణి ఏరియా స్టోర్స్ లో బ్యాటరీల దొంగతనం జరిగిందని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. మంగళవారం పట్టణ ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో కలిసి నార్లాపూర్ గ్రామం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఒక ఆటో పోలీసులను చూసి అనుమానాస్పదంగా వెనుకకు తిరిగి పారిపోతూ కనపడగా, దానిని వెంబడించి పట్టుకోగా ఆటోలో 25 బ్యాటరీలు లభ్యమయ్యాయని తెలిపారు. ఆటోలో ఉన్న నిందితులు పట్టణంలోని రామన్ కాలనీ చెందిన ధనకుంట్ల మునియప్ప, యాపల్ ప్రాంతానికి చెందిన జన్నే నరేంద్ర, ఇందిరానగర్ చెందిన గాజుల శివప్రసాద్ లను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు నేరాన్ని అంగీకరిస్తూ, ఏప్రిల్ 20న అర్ధరాత్రి ఏరియా స్టోర్స్ లో దొంగతనానికి వెళ్లి, బ్యాటరీలను దొంగతనం చేసినట్లు తెలిపారు. వారిని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి, అనంతరం కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించామన్నారు. ఈ కేసులో నేరస్తులను పట్టుకున్న పట్టణ ఎస్ఐ నరేష్, సిబ్బంది రాకేష్, మహేష్, కృష్ణ, శ్రీనివాస్ లను సిఐ అభినందించారు.

# కులగణన లేని "జనగణన వ్యర్థం"

**నల్లగొండలో బీసీ నేతల ఆగ్రహం**

**బీసీ కులగణన లేకుండా జనగణన ఎవరి కోసం.?**

**కేంద్రంపై జాజుల శ్రీనివాస్ గౌడ్ ధ్వజం**

**ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకుంటామని స్పష్టం**

**జనగణనలో 34వ ప్రశ్న ఎక్కడ.?**

**మహిళా బిల్లులో బీసీ 'సబ్ కోటా' ఎందుకు లేదు.?**

**కేంద్రానికి జాజుల ప్రశ్న**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

బీసీ కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా జాతీయ జన గణనలో దేశ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం బీసీలను నమ్మించి మోసం చేయడమైననీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. మంగళవారం నల్లగొండలోని బీసీ నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025 రోజున ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్లో ఈ దప జరిగే జాతి జనగణనలో సమగ్ర కులగననా చేపడతామని నిర్ణయం తీసుకొని తీరా నిన్నటి నుండి జరుగుతున్న జాతి జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించకుండా కేంద్రం బీసీలను పచ్చి మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో ప్రశ్నావళిని రూపొందించి 34వ ప్రశ్నగా బీసీ కుటుంబాలను ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు బీసీ కులాలను లెక్కించకుండా జాతి జన గణన ఎన్నిసార్లు చేపట్టిన బీసీలకు ఒరిగేది ఏమీ లేదని బీసీలకు ప్రయోజనం లేని జాతి జనగణన ఎవరికోసమని ఆయన ప్రశ్నించారు బీసీ కులగణనపై బిజెపి సమాధానశీ ఇవ్వకుంటే మే 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టబోయే తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. మహిళా బిల్లు అడ్డుకునేవారు మహిళా ద్రోహులు అంటున్న బిజెపి బీసీ మహిళలకు సబ్ కోట కల్పిస్తామని ఎందుకు అనడం లేదని ఆయన ప్రశ్నించారు. మహిళ ఆగ్రహ సభలు నిర్వహిస్తున్న బిజెపి ఏ మహిళల ప్రయోజనాల కోసం ఈ బిల్లు తీసుకువస్తుందో సమాజానికి తెలుసని, దేశంలోని 40 కోట్ల మంది బీసీ మహిళల ఆకాంక్షలను గౌరవించకుండా కేవలం 10 శాతం ఉన్న మహిళల కోసం మహిళా బిల్లు తీసుకువస్తే సహించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. మహిళా బిల్లు పేరుతో మరో 80 సంవత్సరాలు అగ్రకులాలే అధికారంలో ఉండాలని ఉంటారని, మహిళా బిల్లు వలన అగ్రకుల నాయకుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళా విలువల్ల లబ్ధి పొందుతారని నిజమైన బీసీ మహిళలకు మహిళా విలువల్ల ఏమాత్రం లాభం లేదని ఆయన తెలిపారు బీసీ డిమాండ్ల సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సుంకర మల్లేష్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, సాయిబాబా ముదిరాజ్, గూడూరు భాస్కర్, జేల్లా ఆదినారాయణ, నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# శాంతి చర్చల పేరుతో దొంగాట !

**ప్రపంచం శాంతిగా ఉండడం అటు అమెరికాకుకు, ఇటు ఇజ్రాయిల్‌కు ఇష్టం లేనట్లుగా ఉంది. తానో శాంతి కాముకుడినని చెప్పకున్న ట్రంప్ చేస్తున్న చర్యలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అశాంతిలోకి నెట్టాయి. దాదాపు రెండు నెలలు కావస్తుందో. ఇరాన్‌పై దాడిని ప్రారంభించిన ఫిబ్రవరి 28 నుంచి ఎప్రిల్ 28 వరకు ..పరిస్థితులు గమనిస్తూ ఇద్దరూ రావణ కుంభకర్ణుల్లా ప్రపంచం మీద విరుచుకు పడుతున్నారు. ఇరాన్ ప్రత్యక్షంగా మిగతా దేశాలు పరోక్షంగా తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అయినా రక్తం మరిగిన పులిలా ఈ ఇద్దరూ తమ పంతాన్ని వీడడం లేదు. యుద్ధ ముగింపు కోసం ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తు న్నారు. శాంతి చర్చల పేరిట ఇరాన్‌ను గుప్పిట పెట్టుకోవాలని చూస్తున్నారు. గల్ఫ్ చమురు ఉత్పత్తిలో ఎదురవుతున్న అంతరాయం అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను కుదిపేస్తోంది.**

మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తలెత్తడానికి ముందు ఉత్పత్తి అయిన ముడి చమురుతో పోలిస్తే రోజుకు సుమారు 14.5 మిలియన్ బ్యారల్స్ ఉత్పత్తి నిలిచిపోయింది. అంటే ఘర్షణకు ముందు జరిగిన ఉత్పత్తిలో 57 శాతం పడిపోయిందని తెలుస్తోంది. పనిలోపనిగా భారత్ చైనాలను నరక కూపాలని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన మూర్ఖత్వాన్ని బయటపెట్టాయి. ఇరాన్‌పై ఒత్తడి పెంచడం తప్ప ఇప్పటి వరకు జరిగిన చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. రసాయన ఆయుధాలు ఉన్నాయని గతంలో ఇరాక్‌పై దాడి చేసి, ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్‌ను బలి తీసుకున్నారు. అక్కడ రసాయన ఆయుధాలు లేవని తేలింది. ఇప్పుడు ఇరాన్‌లో యురేనియం ఉందని, అణ్వాయుధాలు ఉన్నాయని బుకాయించి ఇరాన్‌పై పనిగట్టుకుని దాడి చేశారు. దేశాధినేత ఖమేనని మట్టుపెట్టారు. రెండు నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడ్డా పట్టించుకోవడం లేదు. స్వదేశంలో ట్రంప్‌కు విపరీతమైన వ్యతిరేకత వస్తున్నా లెక్క చేయడం లేదు. ఈ క్రమంలో ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు ముందుకు సాగడం లేదు. అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింప జేస్తోంది. హార్మూజ్‌పై పట్టు సాధించే ప్రయత్నం చేస్తోంది. ఇరాన్‌ను దిగ్బంధించే యత్నాలను యానుకో లేదు. ఇరాన్, అమెరికా మధ్య చాలా అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరినా, కొన్ని విషయాలు ఒప్పందానికి అడ్డంకిగా మారాయని తెలుస్తోంది. ముఖ్యంగా 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అంగీకరించాల్సిందేనని ట్రంప్ పట్టుబడుతున్నారు. ఇదే అంశంపై విలేకరులతో మాట్లాడుతూ ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయకూడదన్నదే తమ ఏకైక లక్ష్యమని ట్రంప్ వెల్లడించారు. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా, ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతి చర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. శాంతి చర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు ఓ మీడియా వెల్లడించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకాదళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షలను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదన్న తన షరతును ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇరాన్ తమను టెలిఫోన్‌లో సంప్రదించవచ్చునని, వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మాట్లాడవచ్చునని ట్రంప్ చెప్పారు. హార్మూజ్ జలసంధి నుంచి మందుపాతరలను తొలగించే పనిలో అమెరికా నౌకాదళం నిమగమైందని ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి వెళ్లిపోయిన తర్వాత ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఇప్పటికే తాము ఒక ఫ్రేమ్ వర్క్‌ను పాకిస్తాన్‌కు అందించామని తెలిపారు. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేందుకు ఇది ఒక మంచి మార్గమని ఆయన చెప్పారు. శాంతి చర్చలపై అమెరికాకు నిజంగా ఆసక్తి ఉందా అన్నది అనుమాన మేనని కూడా అన్నారు. ఇకపోతే త్తిడి, బెదిరింపు, స్వాధీనాల నడుమ ఒప్పందం ఎలా



సాధ్యపడుతుందని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రశ్నించారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో జరిపిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్య చేశారని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది. చర్చలు, కాల్పుల విరమణ సందర్భాల్లో అమెరికా పదేపదే ఉల్లంఘనలకు పాల్పడుతూనే ఉన్నదని, నిర్బంధాలకు తెగబడుతోందని ఆయన అన్నారు. ఇరాన్ ఓడరేవులపై నిషేధం కాల్పుల విరమణ అవగాహనకు తూట్లు పొడవడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ శుద్ధి చేసిన 400 కిలోల యురేనియంను తనకు అప్పగించాలని అమెరికా కోరుతుండగా ఇరాన్ ససేమిరా అంటోంది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా ఆంక్షలు ఎత్తివేసే వరకూ హార్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ఇరాన్ తేల్చి చెప్పింది. ఒప్పందం కుదిరే వరకూ నిర్బంధం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. మొత్తంగా చర్చల పీటముడి వీడేలా లేదు. ప్రపంచం ప్రశాంతంగా నిద్రపోయేలా కూడా లేదు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: మక్తల్ ఎస్ఐ 2 ఆచారి

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,28)



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని మక్తల్ ఎస్ఐ2 ఆచారి తెలిపారు. 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మక్తల్ అయ్యప్ప డిగ్రీ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే లింగ వివక్షత నిర్మూలన, మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, పిల్లల హక్కుల పరిరక్షణపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆచారి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో బాల్యవివాహాలు ఇంకా చోటుచేసుకోవడం ఆందోళనకరమని, ఇది బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని తెలిపారు. బాల్యవివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతుందని చెప్పారు. చట్టపరంగా అమ్మాయిల వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయస్సులో వివాహం చేయకుండా, వారి చదువు మరియు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహించి ఉన్నత విద్యను అభ్యసించేలా చేయాలని, వారి ఆశయాలను గౌరవించాలని పేర్కొన్నారు. అలాగే వృద్ధ తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని, కుటుంబ విలువలను కాపాడాలని తెలిపారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

# బాల్యవివాహం బతుకు ఆగం....

## -బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి...

## - అదనపు కలెక్టర్ నగేష్....

మెదక్ / కొల్చారం ఏప్రిల్ 28(అక్షర కలం):-





ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు. అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తాం : సీఐ అనుముల శ్రీనివాస్



మంగపేట, ఏప్రిల్ 28 ( అక్షర కలం )

: రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల(మల్లూరు) లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంగపేట యస్ఐ టి.వి.ఆర్. సూరి, రెండవ యస్ఐ శ్రీకాంత్ ల తో కలిసి మల్లూరు గ్రామంలోని ఆర్చీ నుండి శ్రీ హేమాచల(మల్లూరు) లక్ష్మీనృసింహస్వామి ఆలయం వరకు రోడ్డును, ఆలయ పరిసర ప్రాంతాలను,. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎలాంటి చర్యాలు తీసుకోవాలో పరిశీలించారు. అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు. స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ చర్యలు తీసుకోనున్నట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, యస్ఐ టి.వి.ఆర్. సూరి తెలిపారు.

# మహిళా, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన....

## - సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి....

## - భరోసా కోఆర్డినేటర్ సౌమ్య....

మెదక్ /కొల్చారం ఏప్రిల్ 28(అక్షర కలం):-



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందనితెలిపారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# ఎం పి ఓ శ్యాంసుందర్ రెడ్డి కి ఘన సన్మానం

## - ఘనంగా వీడ్కోలు సత్కార సమావేశం.....

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,28)

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నాడు మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య ఆధ్వర్యంలో మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన శ్యాంసుందర్ రెడ్డి కి ఎంపీ ఓ గా ప్రమోషన్ పై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సత్కార సభ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మరికల్ మండల తాసిల్దార్ రామకోటి, మండల ఎంపీడీవో పృథ్విరాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ గ్రామాలలో మంచి పేరు ను పొందాలన్నారు. అనంతరం వారి అధ్వర్యంలో శ్యాంసుందర్ రెడ్డి కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్య ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ,నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు మరికల్ గ్రామ వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యం లో శాలువలతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

గద్వాల అక్షర కలం గద్వాల భరోసా కేంద్రం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గద్వాల భరోసా కేంద్రం ఆధ్వర్యంలో మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత, లింగ సమానత్వం, పిల్లల విషయం లో తల్లి తండ్రుల పాత్ర, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సదస్సులు గద్వాల ఇన్‌డోర్ స్టేడియం, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కళాశాలలో వరుసగా నిర్వహించబడ్డాయి.



ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ చర్యలను వివరించారు. పని ప్రదేశాల్లో, విద్యాసంస్థల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే డయల్ 100 లేదా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ప్రస్తుత సమాజంలో మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. పిల్లల భద్రతలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడటం, వారి కదలికలు, స్నేహాలు, ఆన్‌లైన్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని తెలిపారు. అలాగే పిల్లలు ఎదుర్కొనే ప్రతి సమస్యను తల్లిదండ్రులతో పంచుకునేలా నమ్మకం కల్పించాలని చెప్పారు. పిల్లలను అనుమానాస్పద వ్యక్తులతో ఒంటరిగా పంపకూడదని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. చిన్నారుల రక్షణపై ప్రత్యేకంగా గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట




# వరుసగా వికెట్లు కోల్పోవడం మా పతనాన్ని శాసించింది

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ అన్నాడు. 15-20 పరుగుల అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. అయినప్పటికీ తమ బౌలర్లు మ్యాచ్‌ను ఆఖరి ఓవర్ వరకు తీసుకెళ్లారని కొనియాడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 175 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5 ఓవర్లలోనే ఛేదించి చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. డేవిడ్ మిల్లర్(10 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 22 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్‌తో ఆర్‌సీబీ పతనాన్ని శాసించాడు. ఆఖరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 15 పరుగులు అవసరం కాగా.. రొమారియో షెపర్డ్ బౌలింగ్‌లో వరుసగా 6,6,4 బాది మరో బంతి మిగిలి ఉండగానే మిల్లర్ మ్యాచ్‌ను ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రజత్ పాటిదార్.. మిడిల్ ఓవర్లలో వరుసగా వికెట్లు కోల్పోవడం తమ పతనాన్ని శాసించిందని అభిప్రాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ కూడా చాలా నెమ్మదిగా ఉందని తెలిపాడు. 'మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది.




# సూర్య కెప్టెన్సీకి శ్రేయస్ అయ్యర్ ఎసరు..!

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. కెప్టెన్‌గా పంజాబ్ కింగ్స్‌ను ఓటమెరుగని జట్టుగా నడిపిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై కేవలం 35 బంతుల్లో 66 పరుగులు చేసి పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.దాంతో సూర్యకుమార్ యాదవ్ టీ20 కెప్టెన్సీకి ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయ్యర్ నిలకడైన ప్రదర్శన జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌ను సూర్య విజేతగా నిలబెట్టినా.. గతేడాదిగా అతను బ్యాటింగ్‌లో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. తాజా ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 106 పరుగులు మాత్రమే చేసాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ అమెరికాతో మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విఫలమయ్యాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో డకౌట్ అవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028తో పాటు తదుపరి రెండు టీ20 ప్రపంచకప్‌లను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ టీమ్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో ఉంది. ఈ ప్రణాళికల్లో భాగంగా బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాడినే కెప్టెన్‌గా కొనసాగించాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఇంగ్లండ్, ఐర్లాండ్ సిరీస్‌ల తర్వాత సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీపై బీసీసీఐ పునరాలోచన చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గానే కాకుండా.. విజయవంతమైన కెప్టెన్‌గా సత్తా చాటాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు నడిపించిన అతను, 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు కప్ గెలిపించాడు. ప్రస్తుతం పంజాబ్ జట్టును అగ్రస్థానంలో నిలుపుతున్నాడు. హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్ వంటి ఇతర ఆటగాళ్ల కూడా తడబుడుతుండటంతో భారత తదుపరి కెప్టెన్సీ బాధ్యతలు అందుకునే అవకాశం శ్రేయస్ అయ్యర్‌కు ఎక్కువగా ఉంది. సూర్య బ్యాటింగ్ ఫామ్ అందుకోకపోతే.. అయ్యర్ భారత టీ20 జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బంతితో రాణించడం మినహా మరే సమాధానం లేదు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. జట్టులో స్టార్ క్రికెటర్లకు కొదవ లేకున్నా విజయాలు మాత్రం దక్కడం లేదు. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ముంబై ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో ఓటమి అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. అసలేం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని, చెప్పడానికి కూడా ఏమి లేదన్నాడు.అలా హార్దిక్ పాండ్యా ఎందుకు అన్నాడో మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు. బౌలర్ల పేలవ ప్రదర్శన నేపథ్యంలోనే హార్దిక్ ఈ వ్యాఖ్యలు చేశాడని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు.'పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా చెప్పడానికి ఏం లేదన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే అతని దగ్గర ఎలాంటి సమాధానాలు లేవు. గత మ్యాచ్‌లో కొన్ని ఓవర్లలో 20 పరుగుల కంటే ఎక్కువ సమర్పించుకున్నామని హార్దిక్ తెలిపాడు. అయితే ప్రస్తుత ఫార్మాట్‌కు ఈ మాటలు ఏ మాత్రమ అమోదయోగ్యం కాదు. ఈ రోజుల్లో 190 పరుగులు చాలా తక్కువ. పంజాబ్‌పై 190ం లక్ష్యం నమోదు చేసిన ముంబై.. 20 పరుగులు తక్కువగా చేసింది.ఇది స్లో పిచ్ అని, 240 పరుగులు చేయడం కష్టమని హెడ్ కోచ్ జయవర్ధనే అభిప్రాయపడ్డాడు. అయితే ఈ పిచ్‌పై 240 చేయకున్నా.. 220-230 పరుగులు చేయవచ్చు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# లీగల్ వివాదాల్లో దృశ్యం-3 ఆలస్యం కానున్న విడుదల

మలయాళ వెండితెరపై సంచలనం సృష్టించిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో మోహన్ లాల్ హీరోగా వచ్చిన ఈ సిరీస్ సంచలనాలు సృష్టించింది. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడవ భాగం 'దృశ్యం 3' కోసం ప్రేక్షకులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చట్టపరమైన చిక్కుల్లో పడటం ఇప్పుడు కేరళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాను నిర్మిస్తున్న ఆశీర్వాద్ సినిమాస్ సంస్థ గతంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్‌తో కుదుర్చుకున్న డిజిటల్ డీల్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెజాన్ ప్రైమ్ సంస్థ ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు, డిజిటల్ సంస్థకు అనుకూలంగా కీలక తీర్పునిచ్చింది. మే 15వ తేదీ వరకు 'దృశ్యం 3' సినిమాకు సంబంధించి ఎలాంటి కొత్త డీల్స్ క్షి లేదా ఇతర డిజిటల్ హక్కులు కుదుర్చుకోకూడదని నిర్మాతలకు స్టే ఆర్డర్ జారీ చేసింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర యూనిట్ డైలమాలో పడింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మే 21న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిన నేపథ్యంలో సమస్య త్వరగా కొలిక్కి రాకపోతే మే 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు మోహన్ లాల్ అభిమానులు మాత్రం ఈ వివాదం త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు.

# సితార పిక్చర్స్‌లో నితిన్

యంగ్ హీరో నితిన్ వరుస ఫ్లాపులతో బాగా వెనుకబడిపోయాడు. బీష్మ తర్వాత సరైన హిట్ లేక సతమతమవుతున్నాడు. దాంతో లాంగ్ గ్యాప్ తీసుకున్న నితిన్ మరొక సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం ద్వారా సోము, నర్రి అనే ఇద్దరు డెబ్యూ డైరెక్టర్లు టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నారు. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త చిత్రం మే 4వ తేదీన లాంఛనంగా ప్రారంభించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మే 6వ తేదీ నుంచే రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.




# కార్తీతో బోయపాటి మూవీ

టాలీవుడ్‌లో 'మాస్ సినిమాల చిరునామా'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోయపాటి శ్రీను, స్క్రీన్ మీద హీరోని ఎంత పవర్‌ఫుల్‌గా చూపించవచ్చో, విలన్‌ను ఎంత భయంకరంగా సృష్టించవచ్చో.. బోయపాటి సినిమాలను చూస్తే అర్థమవుతుంది. కేవలం ఫైట్లు, రక్తం మాత్రమే కాకుండా, ప్రేక్షకుడి నరాల్లో రక్తం ఉడికేలా చేసే హై-వోల్టేజ్ ఎలివేషన్లు ఆయన సొంతం. ఒక సాధారణ కథను కూడా తనదైన మేకింగ్ స్టైల్‌తో వెండితెరపై ఒక విజువల్ వండర్‌గా మార్చడంలో ఆయన దిట్ట. మొదటి సినిమా నుండి మొన్నటి 'అఖండ-2' వరకు ఆయన ఎంచుకునే యాక్షన్ సీక్వెన్స్, డైలాగ్ డెలివరీలో ఒక ప్రత్యేకమైన 'బోయపాటి మార్క్' స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, అఖండ-2 తర్వాత ఆయన ఎవరితో జతకట్టబోతున్నారనే విషయంపై గత కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మొదట ఐకాన్ స్టార్



అల్లు అర్జున్‌తో సరైనోడు-2 సినిమా ఉంటుందని ప్రచారం జరిగినప్పటికీ, వివిధ కారణాల వల్ల అది పట్టాలెక్క లేదు. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలతో సినిమా ఉంటుందని వార్తలు వచ్చినా, అవి కేవలం పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ పేరు తెరపైకి రావడంతో సినీ ప్రియుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న హీరో కార్తీ కి మాస్ యాక్షన్ సినిమాలంటే మక్కువ ఎక్కువే. మరోవైపు బోయపాటి శ్రీను తనదైన శైలిలో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట. వీరిద్దరి కలయికలో సినిమా వస్తుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో 'టాక్ ఆఫ్ ది టౌన్'గా మారింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# యుద్ధంతో "ప్రపంచానికి" ముప్పు

### చమురు ఆధిపత్యం కోసం ట్రంప్ ఆరాటం

### మోడీ విశ్వగురు కాదు..

### విశ్వ బానిస

### సిపిఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

### యుద్ధ విమోచన కోసం అందరూ ఆలోచించాలి

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా పరోక్షంగా



ముప్పు ఉందని సిపిఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు. నల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ప్రపంచ శాంతి కి విఘాతం అనే అంశంపై టిఎస్ యు టి ఎఫ్, సిఐటియు, పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నలగొండ ఆధ్వర్యంలో మంగళవారం పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ పై ఆక్రమిత యుద్ధం మొదలుపెట్టి 61 రోజులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుని అరెస్టు చేసి నిర్బంధించారని చెప్పారు. ఇరాన్ వెనిజులా, దేశాలలో ఉన్న చమురు నిలువలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారని పేర్కొన్నారు. ఇరాన్ దేశంలో




అను ఆయుధా లు అని బాంబులు నిలువలు ఉన్నాయి అని సాకుతో యుద్ధం ప్రారంభించిన ట్రంప్ పది రోజుల్లో యుద్ధం ముగుస్తుంది ఇరాన్ తమ ఆధీనంలోకి వస్తుందని ట్రంప్ కలలుగన్నారని రాతియుగానికి ఇరాన్ ను నెట్టివేస్తామని మొదట్లో ప్రకటించారనీ, అలా కాకుండా ఇజ్రాయిల్ అమెరికా దాడులకు ఇరాన్ ప్రతిఘటించి ప్రాణాలైనా అర్పిస్తాం అమెరికాకు లొంగిపోమని సాహసోపేతంగా యుద్ధం చేసిందన్నారు. ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆదేశ ప్రజలకు కూడా లాభం చేకూరాదాని ఆదేశ ప్రజలు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. యుద్ధం వల్ల అమెరికా సైతం ఆర్థికంగా నష్టపోతుందని యుద్ధం ఆపాలని ఆదేశ ప్రజలు కోరుతున్నప్పటికీ ఆ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసం యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆ దేశ ప్రజలతో పాటు ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుందని చెప్పారు.

#### మోడీ విశ్వగురు కాదు..

భారతదేశ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంపు ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వేల సంవత్సరాల నుంచి స్నేహ స బంధాలు ఉన్న ఇరాన్ తో పరస్పర వ్యాపార ఒప్పందాలను విరమించుకోవాలని ట్రంప్ సూచించిన దగ్గర వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో అమెరికా ఆదేశాలను పాటించి విశ్వ గురువుగా చెప్పుకునే మోడీ విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడిందని, రాబోయే కాలంలో ఎరువుల కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ విమోచన కోసం అందరూ ఆలోచించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితుల తారుమారు అవుతున్నా ని పేర్కొన్నారు. యుద్ధాల వల్ల ప్రపంచవ్యాప్తంగా నష్టం జరుగుతుందని మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావం నేటికీ ఉందని దానికి ప్రత్యక్ష సాక్ష్యం గా హిరోషిమా నాగసాకి పట్టణాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావంతో భారతదేశంలో సైతం సకాలంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఎరువులు దొరకక ధరలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరూ యుద్ధ విమోచన కోసంఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రస్తుతం యుద్ధాలు కాదు కావాల్సింది శాంతి అని పేర్కొన్నారు. శాంతి కోరుకున్న ప్రతిచోట ప్రశాంతంగా జీవనం సాగుతుందన్నారు. యుద్ధం అంటే మనుషులను చంపడం ఆస్తుల్ని ధ్వంసం చేయడమే కదా అని పేర్కొన్నారు. ఈ సెమినార్ లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హషం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, రాష్ట్ర రైతు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాల్లం మహేష్, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి కన్వీనర్ రాములు, టిఆర్టిఎఫ్ జిల్లా కార్యదర్శి తరాల పరమేష్, దండంపల్లి సత్తయ్య, లక్కపాక రాజు, అవుట రవీందర్, పెంజర్ల సైదులు, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



అక్షర కలం,(చౌటుప్పల్):

నల్లగొండ పట్టణంలోని విస్టా గ్రాండ్ హోటల్లో రెడ్డిమల్ల గాలయ్య మనవడు లక్షిత్ ఆర్య మొదటి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై చిన్నారి ఆశీర్వదించారు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మూసివేతను నిలిపివేయాలి ---డిటిఎఫ్



అక్షరకలం నల్గొండ

ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ విద్యా కమిషన్ ప్రతిపాదించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లో భాగంగా ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలలను మూసివేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని నల్లగొండ డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి .వెంకటేశం పి. వెంకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పి ఆర్ సి గడువు పూర్తయినప్పటికీ కొత్త పిఆర్సి అమలు చేయడంలో జాప్యం చేస్తుందని పెండింగ్ లో ఉన్న డి ఏ లను అదేవిధంగా బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకూ రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో మే 5వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందట టీజీ జెఎసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి. ఏడుకొండలు పుష్ప జిల్లా కార్యదర్శులు ఎం. నాగయ్య టి. వెంకటేశ్వర్లు ఈ. జగతి రాష్ట్ర కౌన్సిలర్ ఎండి. కుర్షిద్ మియా తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీ కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

### నూతన సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న నాలుగు కో-ఆప్షన్ సభ్యుల స్థానాలకు మంగళవారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమిషనర్ పూర్ణ చందర్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం వివిధ విభాగాల్లో ఎన్నికైన సభ్యులు వీరే....

గార్లపాటి దామోదర్ (జనరల్)
నేతాళ్ళ భాగ్యలక్ష్మి (జనరల్ - మహిళా)
ఎండి. మైనోద్దిన్ (మైనారిటీ - జనరల్)



ఏకుల శిపోరమ్మ (మైనారిటీ - మహిళా)



ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లతో పాటు, ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక బిజెపి, ఒక స్వతంత్ర అభ్యర్థి మద్దతు తెలపడం విశేషం. అందరూ చేతులెత్తి ఏకగ్రీవానికి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. దీనితో మున్సిపల్ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని చైర్మన్ పున్న శైలజ ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజా సేవలో మీకున్న అనుభవం దేవరకొండ పట్టణ అభివృద్ధికి దోహదపడాలి. మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన అందించడంలో సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలి. పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నా వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణ సమస్యల పరిష్కారంలో నూతన సభ్యులు కౌన్సిల్‌కు విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు.. ఉన్నత చదువులే ముద్దు

### ఉరుమడ్లలో కిశోర బాలికల ఆరోగ్యం , భద్రతపై అవగాహన సదస్సు



అక్షర కలం : చిట్యాల

కిశోర బాలికలు తమ ఆరోగ్యం, విద్య మరియు వ్యక్తిగత భద్రత పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఐ.సి.డి.ఎస్. ఏ.సి.డి.పి.ఓ. వెంకటమ్మ పేర్కొన్నారు., మంగళవారం ఉరుమడ్ల గ్రామంలో కిశోర బాలికల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్నేహ అవగాహన సదస్సు'కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని 14 నుండి 18 ఏళ్ల లోపు బాలికలు, వారి తల్లులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సెల్ ఫోన్ల వాడకం వల్ల ఎదురవుతున్న ముప్పులను వివరించిన ఏ.సి.డి.పి.ఓ. బాలికలు తమ భద్రతపై రాజీ పడకూడదని సూచించారు. అంతేకాకుండా పిల్లలు తమ మనసులోని ఏ విషయాన్నైనా భయం లేకుండా పంచుకునేలా తల్లిదండ్రులు వారితో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలని, పిల్లలకు అవసరమైన స్వేచ్ఛను ఇస్తూనే వారిని కనిపెట్టుకుని ఉండాలని కోరారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని, అంతవరకు వారికి ఉన్నత చదువులు అందించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో కురుమట్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భాను శ్రీ , కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులు, ఆశా కార్యకర్తలు, వి.బి.కె.లు, సంఘ బంధం అధ్యక్షురాలు మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు సామాజిక మహమ్మారులు

అక్షరకలం దేవరకొండ



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం (28/04/2026) తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలన,బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని, వాటి వినియోగం వల్ల జీవితాలు చిన్నాభిన్నమవుతాయని హెచ్చరించారు. అదేవిధంగా, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మైనాంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్, ఐసీడీఎస్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, సీడీపీఓ, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. సామాజిక మార్పు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## ఇండ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని ఆర్డీవో కు వినతి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700 లో గల ప్రభుత్వ భూమిని చదును చేసి ఇళ్లు లేనివారికి ప్లాట్లు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి కి ఆమె వినపత్రం అందజేశారు. భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సమస్యల పరిష్కారం కై పర్యటించిన అనంతరం ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ సిపిఎం పోరుబాట సందర్భంగా పట్టణంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఆర్డిఓ కు వినతి పత్రం అందజేశామని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు ముందు అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మూడేళ్ళుగా కొత్త పెన్షన్లు రాకపోవడం వల్ల వృద్ధాప్య ,వితంతు, ఒంటరి మహిళలు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే అర్హత కలిగిన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పట్టణంలోని 35 వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మించాలని , జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి స్థాయిని పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , కార్యవర్గ సభ్యులు గంధమల మాతయ్య, బండెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ నాయకులు బర్ల వెంకటేష్ , వల్దాస్ అంజయ్య ,చింతల శివ, కొత్త లలిత ,ఈర్ల రాహుల్, వెంకటేష్, రియాజ్ , తాళ్ల పెల్లి శివ, మన్నె రాజు, కన్నె బోయిన అరుణ, ఇక్కుర్తి కళావతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 1న శ్రీ బాలనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

అక్షర కలం : చిట్యాల



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డులో వెలసిన శ్రీ శ్రీ శ్రీ బాలనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం (జాతర) ఈ నెల 30 నుండి తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఏప్రిల్ 30 గురువారం మరియు మే 1 శుక్రవారం తేదీలలో ఈ వేడుకలు నిర్వహించబడతాయి.?ఏప్రిల్ 30 గురువారం సాయంత్రం 4:11 గంటలకు స్థానిక శివాలయం నుండి ఉత్సవ మూర్తుల ఊరేగింపుతో జాతర ప్రారంభమవుతుంది. ?మే 01 శుక్రవారం ఉదయం 6:11 గంటలకు గణపతి పూజ, స్వస్తివాచనం, మంటపారాధన జరుగుతాయి. ?ఉదయం 8:21 గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేకం. ?ఉదయం 10:31 గంటలకు ఎదురుకోలు ఉత్సవం. ఉదయం 11:15 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా ?మే 1వ శుక్రవారం ఉదయం 11:00 గంటలకు సంతాన ప్రాప్తి కోసం భక్తులకు "గరుడ ముద్ద" ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రాఫ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొననున్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తాం : సీఐ అనుముల శ్రీనివాస్



మంగపేట, ఏప్రిల్ 28 ( అక్షర కలం ) : రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని శ్రీ హేమాచల(మల్లూరు) లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంగపేట యస్ఐ టి.వి.ఆర్. సూరి, రెండవ యస్ఐ శ్రీకాంత్ ల తో కలిసి మల్లూరు గ్రామంలోని ఆర్చీ నుండి శ్రీ హేమాచల(మల్లూరు) లక్ష్మీనృసింహస్వామి ఆలయం వరకు రోడ్డును, ఆలయ పరిసర ప్రాంతాలను,. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎలాంటి చర్యాలు తీసుకోవాలో పరిశీలించారు. అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు. స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ చర్యలు తీసుకోనున్నట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, యస్ఐ టి.వి.ఆర్. సూరి తెలిపారు.

## ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**--విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**



**అక్షరకలం కోదాడ**

రాష్ట్రంలోని ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోదాడ పట్టణం పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏప్రిల్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలు అందించి విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. గత 20 ఏళ్ల క్రితం పరిస్థితి చూస్తే ఉద్యోగి రిటైర్ కావడానికి నాలుగు రోజుల ముందే రావాల్సిన అన్ని బకాయిలు చేతికి వచ్చేవి కానీ, నేడు రిటైర్ అయ్యి ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం దురదృష్టకరం అని మండిపడ్డారు. సకాలంలో రిటైర్మెంట్ బకాయిలు అందక ఆర్థిక ఇబ్బందులతో ఎంతోమంది విశ్రాంత ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ఇది వారి ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, గులాం ఎస్దాని, భ్రమరాంబ, బాలేమియా, హాజీ నాయక్, భూపాల్ రెడ్డి, జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పి హెచ్ సి లోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. ప్రతిరోజూ ఆసుపత్రికి ఎంత మంది అవుట్ పేషెంట్ వస్తున్నారనీ, వచ్చే వారు ఎలాంటి వ్యాధులతో వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే అవసరమైన అన్ని రకాల మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని



కూడా అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా ఎల్లప్పుడూ నిల్వలు ఉండేలా చూడాలని సూచించారు. గత నెలలో పి హెచ్ సి పరిధిలో జరిగిన ప్రసవాల వివరాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అందులో ప్రభుత్వ ఆసుపత్రి లో ఎన్ని ప్రసవాలు జరిగాయనీ అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవాలు కూడా ప్రభుత్వం ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్ఎంల పాత్ర చాలా కీలకమని, వారు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించి గర్భిణీలను ఆసుపత్రికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరగడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ యశోద, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పౌరుడి చేతిలో "వజ్రాయుధం"

# సమాచార హక్కు చట్టం

**రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. చంద్రశేఖర్ రెడ్డి**

**అధికార యంత్రాంగం ప్రజా సేవకులు అన్నది మరువద్దు అని సూచన**

**10 నెలల్లో 15 వేల కేసుల పరిష్కారం**

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**

**సమాచారం ఇవ్వని 15 మంది అధికారులపై వేటు**

**అధికారులకు సమాచార కమిషనర్ల దిశానిర్దేశం**

**నల్గొండలో అవగాహన సదస్సు**

**కలెక్టరేట్‌లో పాల్గొన్న ఐదుగురు సమాచార కమిషనర్లు**

**ప్రస్తుతం కమిషన్ వద్ద కేవలం 10 వేల కేసులు మాత్రమే పెండింగ్**

**రెవెన్యూ, మున్సిపల్ మినహా మిగిలిన అన్ని కేసులు మే 15 లోపు పరిష్కారం**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

ప్రభుత్వ అధికార యంత్రంగాలలో పారదర్శకత, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులు, అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా, బాధ్యతగా సేవలు అందించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్టర్లు, సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశాలపై ఆయా సెక్షన్ల వారిగా కూలంకషంగా వివరించారు. సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసే అధికారం కూడా ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1 )బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చే లా అధికార యంత్రంగాలు తయారు కావాలని, ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు ,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4 (1) బి రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు





తెలిసే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కింద 1,20,000 దరఖాస్తులు వస్తే లక్ష మందికి సమాచారం ఇచ్చిన ఘనత రాష్ట్రానిదని అన్నారు. 15000 నుండి 20వేల వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని తెలిపారు. గడచిన పది నెలల్లో 15 వేల కేసులను రాష్ట్ర సమాచార కమిషన్ పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. కావాలని సమాచారం ఇవ్వని 15 మంది పౌర సమాచార అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని, ఇప్పటివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని, 4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని, మే 15 నాటికి రెవెన్యూ, మున్సిపల్ తప్ప తక్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐవోలు, అధికార యంత్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే సమాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు.

### చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు, పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని ఆయన వెల్లడించారు. 1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని, 2005 సంవత్సరంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. మరో సమాచార కమిషనర్ భోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు, ఉద్దేశాలు, 41బి కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు 4 (1) (బి) రిజిస్టర్ వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రంగాల పై ఉందని, 60 నుంచి 70శాతం అప్పీల్స్ ఫోర్ వన్ బి పైనే వస్తున్నాయని, మరింత సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతను ఆయన తెలిపారు. మరొక కమిషనర్ పీవీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును బాగా పరిశీలించి, చదివి ఇతర పిఐఓలకు పంపించాలని, మొదటి అథారిటీ సరైన విధంగా చర్య తీసుకుంటే రెండవ అప్పులెట్ అథారిటీకి ఎలాంటి అప్పీల్స్ రావని, అలాగే రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. చివరగా రాష్ట్ర సమాచార కమిషనర్ మోషిన్ పర్వీన్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా వచ్చే నోటీసులు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోర్ వన్ బి రిజిస్టర్, దరఖాస్తుల రిజిస్టర్, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ తదితర అంశాలను వివరించారు.

### సమీక్షలు నిర్వహిస్తున్నాం....

సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా , మండల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు ఉన్నారు.

# నో డీజిల్

**అల్లాడుతున్న అన్నదాతలు..**

**బంకుల వద్ద వాహనాల బారులు**

**కొండమల్లేపల్లికి క్యూ కట్టిన వాహనాలు**

**అక్షరకలం దేవరకొండ**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. దేవరకొండ పట్టణంలోని దాదాపు అన్ని పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో హార్వెస్టర్లకు (వరి కోత మిషన్లకు) డీజిల్ ఎంతో అవసరం. అయితే, బంకుల్లో స్టాక్ లేకపోవడంతో కోతలు నిలిచిపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు. దేవరకొండలో డీజిల్ దొరకకపోవడంతో, వాహనదారులు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండమల్లేపల్లి వైపు పరుగులు తీస్తున్నారు. అక్కడ కూడా ఒకట్రెండు బంకుల్లోనే స్టాక్ ఉండటంతో వాహనాలు వందల మీటర్ల మేర బారులు తీరాయి. మల్లేపల్లిలోని పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టర్లు, కార్లు, లారీలు క్యూ కట్టడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తలెత్తుతున్నాయి. ఒక్కో వాహనానికి డీజిల్ నింపడానికి అరగంటకు పైగా సమయం పడుతోంది.

### కొరతకు కారణాలు ఏంటి.?

గతంలో ఆయిల్ కంపెనీలు బంకు యజమానులకు క్రెడిట్ (అప్పు) సౌకర్యం కల్పించేవి. ఇప్పుడు ఆ సౌకర్యాన్ని రద్దు చేసి, నగదు చెల్లిస్తేనే స్టాక్ పంపిణీ చేస్తుండటంతో యజమానులు తగినంత స్టాక్ తెప్పించలేకపోతున్నారు. డీజిల్ లీటరుపై దాదాపు 30 రూపాయల వరకు ధర పెరిగే అవకాశం ఉందన్న



ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో అధిక లాభాల కోసం బంకు యజమానులే కావాలని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శని, ఆదివారాల్లో బ్యాంకులకు సెలవు రావడం వల్ల నగదు చెల్లింపుల్లో జాప్యం జరిగి, స్టాక్ రావడం ఆలస్యమైందని మరికొందరు చెబుతున్నారు. పెట్రోల్ దొరుకుతోంది కానీ డీజిల్ మాత్రం దొరకడం లేదు. డీజిల్ కోసం డబ్బాలతో గంటల తరబడి బంకుల వద్ద వేచి చూడాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి స్టాక్ అందుబాటులోకి వచ్చేలా చూడాలని ఓ ఒక రైతు తన ఆవేదనను వ్యక్తపరిచారు. దేవరకొండ, కొండమల్లేపల్లి ప్రాంతాల్లో డీజిల్ కొరత వల్ల అటు రవాణా రంగం, ఇటు వ్యవసాయ రంగం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### త్వరలోనే సమస్య పరిష్కారం..... ( ముబీన్ ఏఎస్ఓ దేవరకొండ )

దేవరకొండ పట్టణంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన డీజిల్ కొరతపై ఏరియా సప్లై ఆఫీసర్ ముబీన్ స్పందించారు. జిల్లాలో నెలకొన్న ఈ సమస్యపై ఆయన క్షేత్రస్థాయి వివరాలను వెల్లడించారు. బంకు యజమానులు డీజిల్ కోసం ఇప్పటికే డీడీలు (డిమాండ్ డ్రాఫ్ట్ ) కట్టి ఉన్నారని, అయితే ఆయిల్ కంపెనీల నుంచి స్టాక్ డెలివరీ కావడంలో జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ సమస్యపై ఇప్పటికే ఐఓసి సేల్స్ ఆఫీసర్లతో, జిల్లా అధికారులతో మాట్లాడినట్లు ముబీన్ పేర్కొన్నారు. ఒకటి లేదా రెండు రోజుల్లో సరఫరా సాధారణ స్థితికి వస్తుందని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ రోజు ఒక లోడ్, రేపు మరొక లోడ్ వచ్చే అవకాశం ఉందని, డీడీలు కట్టిన ప్రాధాన్యత క్రమంలో బంకులకు స్టాక్ అందుతుందని వివరించారు. ప్రస్తుతం ఆయిల్ కంపెనీల వద్దే స్టాక్ డెలివరీలో సమస్య ఉందని, అందుకే ఈ అంతరాయం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా అధికారులు, సేల్స్ ఆఫీసర్లు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని, వాహనదారులు, రైతులు సహనంతో ఉండాలని ముబీన్ కోరారు. త్వరలోనే అన్ని బంకుల్లో డీజిల్ అందుబాటులోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మంత్రి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్




**అక్షరకలం కోదాడ**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన విమర్శలను కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే నరసింహారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తెలంగాణ భవన్ వేదికగా ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రిపై చేసిన వ్యాఖ్యలకు నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోళ్ల ఆనంద్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్ పాషా, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో రాష్ట్ర స్థాయికి ఎదిగిన అంకూరి నరసింహ

**దేవరకొండ:**



అంకూరి నరసింహ భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రెండోసారి బాధ్యతలు చేపట్టారు. సామాన్య కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం.. ఏబీవీపి ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించి, 2003లో దేవరకొండ నగర కార్యదర్శిగా, ఆ తర్వాత రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేశారు.2011లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, 2018-22 వరకు నల్గొండ జిల్లా ఉపాధ్యక్షునిగా సేవలందించారు.2023-26 వరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సమర్ధవంతంగా పనిచేసిన ఆయనకు, పార్టీ అధిష్టానం తాజాగా రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాధ్యతలు అప్పగిస్తూ నియామక పత్రం అందజేసింది. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నరసింహ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కమ్యూనిటీ రేడియోను ప్రారంభించిన బీబీనగర్ ఎయిమ్స్

దేశంలోనే తొలి ఎయిమ్స్ గా రికార్డ్



**అక్షర కలం బీబీనగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( ఎయిమ్స్) లో 89.6 ఎఫ్ ఎం కమ్యూనిటీ రేడియో ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ అమితా భట్ మాట్లాడుతూ బీబీనగర్ ఎయిమ్స్ లో ఎఫ్ ఎమ్ కమ్యూనిటీ ద్వారా ఎయిమ్స్ లో ప్రజా సంబంధాలు బలపడతాయని అన్నారు. ఎఫ్ ఎం కమ్యూనిటీ రేడియో ప్రారంభించిన ఎయిమ్స్ లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ చే ట్రాఫిక్ గురించి అవగాహన కార్యక్రమం

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,28)**



మక్తల్ పట్టణం ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ పోలీస్ మాట్లాడుతూ.. ముఖ్యంగా చిన్నపిల్లలు 18 సంవత్సరాల వరకు ఎలాంటి వాహనాలు నడపరాదని, పెద్దవారు రోడ్డుపై బండి నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని, ఎడమవైపు వాహనాలు నడపాలని ఈ సందర్భంగా తెలిపారు. వాసవి క్లబ్ పెద్దలు మాట్లాడుతూ.. మీ ఇంట్లో పెద్దవారికి కూడా ఈ ట్రాఫిక్ నియమనిబంధనలు తెలపాలని, వారు పాటించడం వల్ల ఇంటికి సురక్షితంగా చేరుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ,వాసవి క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్లు బిలకంటి నరసయ్య, కల్వ శ్రీనివాస్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు అశోక్, పీఈటి రూప, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యమైతే మిల్లులకు నోటీసులు

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరిక

రైస్ మిల్లుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని ఆదేశం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలోని ఉదయ్ రైస్ మిల్, వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైస్ మిల్లు యజమానులతో ఆయన మాట్లాడుతూ ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని



ఆదేశించారు.రోజుకు కనీసం 10 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని, పనిని తగ్గించకుండా పూర్తి సామర్థ్యంతో కొనసాగించాలని చెప్పారు. అలాగే హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే సూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.తనిఖీ సమయంలో గోదాముల్లో గన్ని బ్యాగుల నిల్వలు, స్థలము, అన్‌లోడింగ్ జరుగుతున్న లారీలను పరిశీలించిన కలెక్టర్ రోజుకు ఎన్ని లారీలు అన్‌లోడ్ అవుతున్నాయని, ప్రస్తుతం ఎంతమంది హమాలీలు పనిచేస్తున్నారని? వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరానికి అనుగుణంగా మరింత మంది హమాలీలను నియమించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్లోడింగ్ తొందరగా చేయకపోతే సంబంధిత మిల్లులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే రా రైస్ మిల్లు నుంచి హమాలీలను తీసుకొచ్చి వారితో అన్లోడింగ్ చేయించాలని, ఆదేశించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మిల్లు యజమానులను కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డీఎం రాంపతి నాయక్, తహసిల్దార్ విజయ్, పౌరసరఫల డిటి ప్రదీప్, మిల్లు ఓనర్లు రమేష్, నరేష్, జిపిఓ జ్యోతి కలెక్టర్ వెంట ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్ సెగ

'నో స్టాక్' బోర్డులతో వాహనదారుల బెంబేలు!

అధికారులు కొరత లేదంటున్నా.. నిల్వ కోసం ఎగబడుతున్న జనం ---బంకుల వద్ద భారీ క్యూలైన్లు.

**అక్షరకలం, చండూరు**



చండూరు పట్టణంలో గత రెండు రోజులుగా పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు, దాదాపు అన్ని బంకుల్లోనూ 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో జనం ఆందోళన చెందుతున్నారు. మంగళవారం సాయంత్రం ఒక బంకుకు పెట్రోల్ ట్యాంకర్ వచ్చిందన్న సమాచారంతో వాహనదారులు ఒక్కసారిగా అక్కడికి చేరుకోవడంతో భారీగా వాహనాలు బారులు తీరాయి. ఇంధన కొరత ఏమీ లేదని, సరఫరా సజావుగానే జరుగుతోందని అధికారులు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ, సామాన్యులు మాత్రం ఆ మాటలను నమ్మే స్థితిలో లేరు. ముమ్ముందు అసలు దొరకదేమోనన్న భయంతో అవసరం ఉన్నా లేకపోయినా క్యాన్లు, డ్రమ్ములతో వచ్చి ఇంధనాన్ని నిల్వ చేసుకుంటున్నారు. ప్రతిరోజూ కేవలం వంద రూపాయల పెట్రోల్ పోయించుకునే వారు కూడా ప్రస్తుత పరిస్థితుల వల్ల ట్యాంక్ ఫుల్ చేయించుకుంటుండటంతో ఉన్న స్టాక్ కాస్తా గంటల్లోనే నిండుకుంటోంది, ఫలితంగా కృత్రిమ కొరత ఏర్పడి సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# కొండమల్లేపల్లి మండలంలో ఎక్సైజ్ దాడులు..ఐదు కేసులు నమోదు

**అక్షరకలం దేవరకొండ**



నల్గొండ జిల్లా డి.పి.ఇ.ఓ ఆదేశాల మేరకు మంగళవారం దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు కొండమల్లేపల్లి మండల పరిధిలోని పలు తండాలలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాటుసారా ను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీగా బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దేవరకొండ ఎస్.హెచ్.ఓ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్.టి.ఎఫ్ హైదరాబాద్ మరియు ఏసీ ఎన్ఫోర్స్‌మెంట్ నల్గొండ బృందాలతో కలిసి కొండమల్లేపల్లి మండలంలోని అంబోత్ తండా, మేగ్యా తండా, పన్నీ తండా గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న ఐదు కేసులను నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తండాల నుంచి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన సుమారు 600 లీటర్ల బెల్లం పానకాన్ని (ఫజ్ వాష్ ) పోలీసులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే అక్రమ నాటుసారా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో దేవరకొండ ఎక్సైజ్ సిబ్బంది, ఎస్.టి.ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అక్షర కలం బీబీనగర్**



బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన సుక్క వంశీ ఇటీవల ప్రమాదానికి గురై హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. ఆసుపత్రి ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద 38,000/ రూపాయల సహాయం మంజూరైంది. అట్టి చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, స్థానిక సర్పంచి పంజాల శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి లబ్ధిదారునికి మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి , ఉప సర్పంచి గోలి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు సోమ శివ కుమార్, రొడ్డ శ్రీనివాస్, రాగీర్ శ్యామ్ , కట్ట ప్రభాకర్, బాబా, పొట్ట శరత్ , విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## కొమిరెడ్డిపల్లిలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**గండీడ్ . ఏప్రిల్ 28 .అక్షర కలం ;**



గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగల సుజాతతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి యువ నాయకుడు టైగర్ రవీందర్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొంగల సుజాత మాట్లాడుతూ గ్రామంలోని రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రైతులకు అందేలా ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టైగర్ రవీందర్ మాట్లాడుతూ రైతులు ప్రైవేట్ దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. పారదర్శకంగా తూకం, వేగవంతమైన చెల్లింపులు జరగనున్నాయని చెప్పారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని, గ్రామస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బుద్ధవనం సందర్శించిన స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్లు..

బుద్ధుని జీవితాన్ని తెలుసుకోవాలి ఆచరించాలి- స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్రీనివాస...

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**



గౌతమ బుద్ధుని జీవితం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ పి. వి. శ్రీనివాస రావు అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్లు పి వి.శ్రీనివాసరావు, మొహసిన పర్వీన్, దేశాల భూపాల్, బి.అయోధ్య రెడ్డి లు మంగళ వారం సందర్శించారు. సోమవారం రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ పైన సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం రాత్రి నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి మిర్యాలగూడ ఇంచార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం టూరిజం లాంచిలో నాగార్జున సాగర్ జలాశయంలో కాసేపు విహరించిన అనంతరం బుద్ధవనం సందర్శించారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించారు. అనంతరం వీరు బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించారు. మహా స్తూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించి బుద్దవనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను వివరించారు. వీరితోపాటు స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ల కార్యదర్శులు కే. ప్రమీల, డి జె. వరలక్ష్మి, జే. రాము, పెద్దవూర తాసిల్దార్ బానోతు కాసిం, ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ ముత్తయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 9 వ వార్షికోత్సవ మహాసభ వేడుకలు మంగళవారం భువనగిరి లో ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆస్పత్రి నుంచి మద్ది నర్సింహారెడ్డి గార్డెన్ వరకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. వార్షికోత్సవ మహాసభకి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి 9వార్షికోత్సవ మహాసభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సంఘం సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా కృషి చేస్తానని మరియు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వినిపించేందుకు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి , పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నేతి రాజేశ్వరరావు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోనుగోటి హనుమంత రావు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు కాటేపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్,జిల్లా కోశాధికారి రాంచందర్ , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రొయ్యల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారులు నల్లమాస విశ్వనాథం, రాష్ట్ర ఈ సి మెంబర్ మురహరి, జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28:**

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో



అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీనేజీ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన కల్పించిన ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణకుమారి.



**అక్షర కలం / ఇల్లెందు.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కిషోర్ బాలికల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు ఎంఈఓ మాచర్ల ఉమాశంకర్,ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి, బాల్య వివాహాల గురించి, చట్టాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అర్చన, ఆర్ బి ఎస్ కే డాక్టర్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఆశ, తల్లులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28:**

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహణ



**గద్వాల్ అక్షర కలం**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమాన్ని మల్దకల్ గ్రామ రైతు వేదికలో నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరప్ప మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ మధ్య అనుసంధానం పెంపొందించడమే లక్ష్యమని, ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరవేసి దిగుబడులు, ఆదాయం పెంచడంలో ఇది దోహదపడుతుందని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. బి. ప్రశాంత్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంట మార్పిడి, మార్కెట్ గిరాకీ ఉన్న పంటల సాగుపై సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించగా, ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రవీణ్ మినుములు, కందుల పంటలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన రకాలతో నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా ఆదాయం పెంపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపరచడం, మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, పాలెం శాస్త్రవేత్తల బృందం, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## జమ్ములమ్మ అవ్వ దేవతను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు

**గద్వాల అక్షర కలం**

మంగళవారం రోజు జమ్మిచెడు జమ్ములమ్మ దేవతను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు.జమ్ములమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులకు జమ్ములమ్మ ఆలయ ఈ ఓ పురేందర్ వారికీ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు



**గద్వాల్ అక్షర కలం**

గద్వాల్ పట్టణంలో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కేంద్రం గద్వాల్ పట్టణంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్న పాత సాయుధ దళాల కార్యాలయ ప్రాంగణంలో, పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన ప్రారంభించబడినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పనిచేస్తుంది. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాలలో మూసివేయబడుతుంది.ఈ కేంద్రంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం టీ మరియు అల్పాహార సౌకర్యాలు కల్పించబడతాయి. అదేవిధంగా, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రాథమిక సంరక్షణ, ఆరోగ్య సేవలు మరియు సామాజిక మద్దతు అందించబడుతుంది. వృద్ధుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం.ఇంకా టీవీ, వార్తాపత్రికలు, ఇండోర్ గేమ్స్ మరియు తోటి వృద్ధులతో సమయం గడపడానికి సామాజిక కార్యక్రమాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని తగ్గించడంలో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషించనుంది.60 సంవత్సరాలు పైబడిన మహిళలు మరియు పురుషులు తమ ఆధార్ కార్డు మరియు మొబైల్ నంబర్ సమర్పించి ఈ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చు. అర్హులైన వృద్ధులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు: 9949463238 ను సంప్రదించగలరు.

## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.

**గద్వాల్ అక్షర కలం**

అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను పక్కాగా పాటించాలిసంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు



పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరపున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యాపార నిర్ణయాల్లో ఏఐ-ఎంఎల్ వినియోగంపై గీతంలో కార్యశాల

### మే 25 నుంచి 29 వరకు ఐదు రోజుల ఆన్‌లైన్ ఎండీపీ

### అధ్యాపకులకు ఆచరణాత్మక శిక్షణ

### డేటా ఆధారిత నిర్ణయాలపై దృష్టి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో వ్యాపార నిర్ణయం తీసుకోవడం కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) యంత్ర అభ్యాసం (ఎంఎల్)"పై ఐదు రోజుల ఆన్‌లైన్ ఆచరణాత్మక కార్యశాల (ఎండీపీ)ను మే 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

ఆధునిక వ్యాపార నిర్ణయాల్లో ఏఐ, ఎంఎల్ ప్రాధాన్యాన్ని పాల్గొనేవారికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల ఆకర్షణ, డిమాండ్ అంచనా, నష్టాల విశ్లేషణ,మార్కెటింగ్ వ్యూహాల రూపకల్పన వంటి అంశాల్లో డేటా ఆధారిత నిర్ణయాలకు ఈ సాంకేతికతలు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యశాల ప్రధానంగా నిర్వహణ, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, కంప్యూటర్ అప్లికేషన్లు, ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకుల కోసం రూపొందించబడింది.సాంకేతిక అంశాలకే పరిమితం కాకుండా వ్యాపార వినియోగ ఉదాహరణలు,ఆచరణాత్మక ప్రదర్శనలు, నమూనా ఉత్పత్తి వివరణపై దృష్టి సారిస్తుందని తెలిపారు.బిజినెస్ అనలిటిక్స్, డేటా సైన్స్, ఏఐ-ఎంఎల్ రంగాల్లో అనుభవం కలిగిన డాక్టర్ ఎం. కామాక్షయ్య ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించనున్నారు. పర్యవేక్షిత, పర్యవేక్షించని అభ్యాసం, సిఫారసు వ్యవస్థలు, సమిష్టి నమూనాలు వంటి అంశాలను వివరించనున్నారని తెలిపారు.కార్యశాల ముగిసే సమయానికి పాల్గొనేవారు ఏఐ-ఎంఎల్ పద్ధతులపై అవగాహనతో పాటు వాటిని వ్యాపార సమస్యలకు అన్వయించుకునే సామర్థ్యాన్ని పొందుతారని నిర్వాహకులు తెలిపారు.పాల్గొనదలచిన వారు తమ పేర్ల నమోదు, రుసుము వివరాల కోసం యిజూఖబశ్రీఏస్త్రఢ్ఖువ.వసబ కు ఈ-మెయిల్ చేయాలని లేదా డాక్టర్ జోసెఫ్ పాల్‌ను సంప్రదించాలని సూచించారు.



# పెట్రోల్,డీజిల్ కొరత నివారణకు ప్రభుత్వంవెంటనేచర్యలుచేపట్టాలి.

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, మండల తహసిల్దార్ కు వినతి.




అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం పట్టణంలో గత రెండు, మూడు రోజులుగా పెట్రోల్ కొరతతో వాహనవినియోగదారులు,వ్యాపారులు,రైతులుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని తక్షణమే పెట్రోల్, డీజిల్ కొరత నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ. నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం. స్వామి, లు డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ కొరత నివారించాలనికోరుతూస్థానికఅంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం మండల తహసీల్దార్ ధనియాల. వెంకటేశ్వరరావు, కు వినతి పత్రం అందించారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పెట్రోల్,డీజిల్ కొరత నివారణకు చర్యలు చేపడతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంబి.నర్సారెడ్డి,గడ్డం.స్వామి,లు మాట్లాడుతూభద్రాచలంపట్టణంలోని పలు పెట్రోల్ బంకు యజమానులు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని కొన్ని బంకుల వద్ద వందలాది వాహనాలుబారు తీరివినియోగదారులుతీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు.దేశంలో రాష్ట్రంలో పాలకులు పెట్రోల్ డీజిల్ కొరత లేదని,అన్నిచర్యలుచేపడ ుతున్నామనిప్రగల్భాలుపలక డంసోచనీయమన్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా జిల్లా కలెక్టర్ గారు పెట్రోల్ డీజిల్ కొరత లేదని ప్రకటన చేయడం ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు.పెట్రోల్ డీజిల్ కొరత లేకుంటే పెట్రోల్ బంకులుఎందుకుమూతపడతాయని ప్రశ్నించారు.అదేవిధంగా వంట గ్యాసు తో పాటు వ్యాపారస్తులకు డొమెస్టిక్ గ్యాస్ సరఫరా సక్రమంగా అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఅన్నారు.తక్షణమే ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి భద్రాచలం పట్టణంలో నెలకొన్న పెట్రోల్,డీజిల్,గ్యాస్ కొరతను నివారించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నకరికంటి.నాగరాజు, అజయ్ కుమార్,కుంజా.శ్రీనివాస్, ధనకొండ.రాఘవయ్య,భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం వి ఎస్. నారాయణ,బి జె ఎల్ పి.దాసు, ముత్తయ్య,ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, కొరసా.రవి, కారు అడ్డ యూనియన్ నాయకులు సుబ్బారావు,ఖలీలు, పాల్గొన్నారు.

# వ్యవసాయానికి సహకరిస్తాం.

## దేవస్థానానికి రైతులుసహకరించాలి.

## దేవస్థానం ఈవో.దామోదర్ రావు,



అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం రామాలయం మరియు పురుషోత్తపట్నంగ్రామరైతులమధ్యలో దశాబ్దాల కాలంగా జరుగుతున్న పరిణామాలువీటన్నింటినీపరిగణలోకితీసుకొనిపురుషోత్తపట్నంరైతులను పిలిపించుకొని రైతు లతోరెండునుంచి మూడుసార్లు చర్చలు జరిపి వారి యొక్క సమస్యలను తెలుసుకొని పంటలు పండించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమవంతుతాముచేస్తామనిభద్రాచలం శ్రీసీతారాములదేవస్థానంఆలయ ఈవో.దామోదర్ రావు,తెలిపారు. అదేవిధంగా రైతులందరూ కూడా దేవస్థానానికి రావలసినటువంటి ఆక్యుపేషన్ చార్జెస్ ను కట్టాలని సూచించారు. అందుకు రైతులు సానుకూలంగాస్పందించిఅప్పటికప్పుడు కొందరు రైతులు వెంటనే చెల్లించడం జరిగింది. రైతుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి సమస్య లేకుండా,మరియు దేవస్థానానికి ఆక్యుపేషన్ చార్జెస్ ను పుష్పగుచ్ఛంఇచ్చి, శాలువాతోసత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పురుషోత్తపట్నంరైతులుమాట్లాడుతూ గతంలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లందరూ కూడా ఏనాడు కూడా రైతులను పిలిపించి వారి యొక్క సమస్యలు వినే ప్రయత్నం కూడా చేయలేదని,కానీ ప్రస్తుత ఈవో.దామోదర్ రావు,మాత్రం రైతుల యొక్క సమస్యలను, దేవస్థానం నకు కూడా ఇబ్బంది లేకుండా చేసినందుకు ఆయనకు పురుషోత్తపట్నం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిల్డింగ్ వర్కర్స్ జే ఏ సీ ఆధ్వర్యం లో కూలీ రేట్ల పై చర్చ, మే డే సందర్భంగా అడ్డాలపై జెండా ఆవిష్కరణలు చేయండి.----

## బిల్డింగ్ వర్కర్స్ జేఏసీ నేతలు.

అక్షర కలం / ఇల్లెందు.

ఇల్లందు పట్టణంలోని స్థానిక సీఐటీయు కార్యాలయం వద్ద బిల్డింగ్ వర్కర్స్ సమస్యలపై మంగళవారం జేఏసీ నేతలు సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు అసంఘటితరంగ కార్మికులైన బిల్డింగ్ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులు కైంకర్యం చేస్తు, వెల్ఫేర్ బోర్డు ను నిర్వీర్యం చేస్తున్నట్లు సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి ఈ సభలో పాల్గొని మాట్లాడుతూ తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ మే డే సందర్భంగా అడ్డాలపై ఎర్ర జెండా ఎగుర వేయాలని, ఇల్లందు



పట్టణం లో ర్యాలీ నిర్వహించాలని పిలుపు నిచ్చారు. మే డే సందర్భంగా రోజు కూలి కొత్త రేట్లు విడుదల చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ టీయూ నుంచి కామ నాగరాజు,వెంకన్న, ఐఎన్టియూసి బత్తుల వెంకటనారాయణ,మస్తాన్, ఎర్ర శ్రీను,తిరుపతయ్య, రామన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివి

## మధుసూదన్ సంతాప సభ లో టి జే ఎఫ్ నేతలు

అక్షర కలం/ ఖమ్మం నగరం :




ఖమ్మం:డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివని, పత్రిక రంగంలో జర్నలిస్టుగా మారగాని మధుసూదన్ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం మారగాని మధుసూదన్ సంతాప సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో చిర్రా రవి, వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరో గా అదేవిధంగా వివిధ దినపత్రికలలో మధుసూదన్ పని చేశారని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చందడం బాధాకరమని అన్నారు. మధుసూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటం వద్ద జర్నలిస్టులు పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, వనం నాగయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి విక్కీ గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదగిరి , పులి శ్రీను, వర్కింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , సహాయ కార్యదర్శి మూలా జీవన్ రెడ్డి, రోసి రెడ్డి, మోదుగు శ్రీధర్, ఆర్. కే. , ప్రసాద్, ప్రచార కార్యదర్శి నల్లమోతు గిరి, శ్రీను, బోడ పట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్స్,వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

## యువ నాయకుడు అసర్ల రాజు యాదవ్



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ :28

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు విరివిగా తాగి మీరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు ఆసర్ల శ్రీనివాస్,బండి శ్రీనివాస్, వరదోలు మల్లేశం, వరదోలు సాగర్, వరదోలు తిరుపతి, మ్యాదరబోయిన వంశీ,ఫీల్డ్ అసిస్టెంట్ శీను, పెర్కా నవీన్ కుమార్, ఏటి రజనీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


# టిఫిన్ బాక్స్ వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ


## యువ నాయకుడు అసర్ల రాజు యాదవ్

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున టిఫిన్ బాక్స్ మరియు వాటర్ బాటిల్స్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన యువ నాయకుడు ఆసర్ల రాజు యాదవ్ అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు విరివిగా తాగి మీరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసర్ల రాజు యాదవ్ తో పాటు ఆసర్ల శ్రీనివాస్,బండి శ్రీనివాస్, వరదోలు మల్లేశం, వరదోలు సాగర్, వరదోలు తిరుపతి, మ్యాదరబోయిన వంశీ,ఫీల్డ్ అసిస్టెంట్ శీను, పెర్కా నవీన్ కుమార్, ఏటి రజనీకాంత్, రాజేష్


# అటీజం నివారణకు నూతన పరిశోధనలు

## రిస్ ప్లేస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి

మహబూబ్ నగర్. ఏప్రిల్ 28 అక్షర కలం ; గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల కాలంలో ఆందోళనకరంగా పెరుగుతున్న ఆటిజం కేసులు ప్రపంచవ్యాప్తంగా శ్రద్ధను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం పుట్టే ప్రతి 50 మంది పిల్లల్లో ఒకరు ఆటిజంతో బాధపడుతున్నారని అంచనా. ఇదే ధోరణి కొనసాగితే రానున్న రెండు దశాబ్దాల్లో ప్రతి 10 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రిస్ ప్లేస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ తొడుపునూరి కీలక పరిశోధనలను ప్రస్తావించారు. పర్యావరణ కాలుష్యం మరియు గట్ ఆరోగ్యం (+బ్ ఎముశ్రీష్ట) సరిగా ఉంటే ఆటిజాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఆయన పేర్కొన్నారు. అమెరికా పర్యావరణ పరిరక్షణ సంస్థ 2005లో నిర్వహించిన “బాడీ బర్డెన్ స్టడీ”తో పాటు, 2025లో విడుదలైన “మేక్ అమెరికా హెల్తీ అగైన్ (మీహానా)” నివేదికలను ఆయన ఉదహరించారు. ఈ పరిశోధనల ప్రకారం వ్యవసాయంలో ఉపయోగించే రసాయనాలు, పరిశ్రమల కాలుష్యాలు, నాన్-స్టిక్ వంట పాత్రల నుంచి విడుదలయ్యే హానికర పదార్థాలు, ఆహార పరిరక్షణ రసాయనాలు శరీరంలో క్రమంగా చేరి (బయో అక్యుమిలేషన్) గర్భస్థ శిశువుల నాడీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గట్ మైక్రోబయోమ్‌ను దెబ్బతీసి, మెదడు అభివృద్ధి, రోగ నిరోధక శక్తి, నాడీ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ప్రారంభ దశలోనే ఈ రసాయనాల ప్రభావాన్ని తగ్గించి గట్ మైక్రోబయోమ్‌ను మెరుగుపరిస్తే భవిష్యత్ తరాల్లో ఆటిజం ప్రబల్యతను తగ్గించవచ్చని సూచించారు. ప్రభుత్వం పర్యావరణ కాలుష్య నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఆహారం మరియు తాగునీటి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా, ఆటిస్టిక్ పిల్లల్లో గట్-బ్రెయిన్ యాక్సిస్‌ను సమతుల్యం చేసే “ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఫీమీ)” చికిత్సను దేశంలో తొలిసారిగా అందిస్తున్న సంస్థగా రిస్ ప్లేస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిలిచింది. దేశంలో తొలి స్టూల్ బ్యాంక్‌ను కూడా ఈ సంస్థ ఏర్పాటు చేసింది. ఆటిజం ఉన్న పిల్లల్లో తరచుగా కనిపించే మలబద్ధకం, ఉబ్బరం, జీర్ణ సమస్యలను ఈ చికిత్స ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఫీమీ చికిత్స ద్వారా ఆటిజం లక్షణాల్లో 30 నుంచి 40 శాతం వరకు మెరుగుదల కనిపిస్తోందని వెల్లడించారు. అదేవిధంగా నిర్దిష్ట మెదడు ప్రాంతాలకు సంకేత అణువులను చేరవేసే నూతన చికిత్సలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇవి భవిష్యత్తులో 70 నుంచి 80 శాతం వరకు రికవరీ అందించే అవకాశముందని పేర్కొన్నారు. అయితే ఈ పరిశోధనలకు మరో దశాబ్దం సమయం పట్టవచ్చని అంచనా. దేశంలో ఆటిజం కారణాలు, నివారణ మార్గాలపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం సమస్యను మరింత పెంచుతోందన్నారు. గర్భధారణకు ముందే ఆటిజాన్ని అరికట్టే అవకాశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రిస్ ప్లేస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు.



# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు - సురేఖ పెళ్లిరోజు సందర్భంగా సాయి భోజన్



బెల్లంపల్లి, ఏప్రిల్ 28 అక్షర కలం:

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జిల్లాలోని మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు - సురేఖ ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ బాయ్, అతని కుమారుడు, హైకోర్టు న్యాయవాది ఇమ్రాన్, సల్మాన్ ల సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని సూచించారు. ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, దాతలు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ బాయ్, హైకోర్టు న్యాయవాది ఇమ్రాన్ సల్మాన్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఆసుపత్రి వైద్యుడు సాహిత్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, భోగ శ్రావణ్, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్ కు ఆత్మీయ సన్మానం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28:

రాష్ట్ర గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నియమితులైన తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ను సోమవారం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో చేసిన వీరోచిత పోరాట ఫలితంగా, 1200 మంది అమరవీరుల ఆత్మబలిదానంతో, సీమాంధ్ర దోపిడి వలస పాలన అంతమై, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన ఎమ్మెల్సీ కోదండరాంకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ఎన్నో పోరాటాలు చేసి, జైలు పాలై, అన్ని రకాలుగా నష్టపోయిన తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోకపోవడం మూలంగానే ఆ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు, నిరుద్యోగులు ఇంటిదారి పట్టించారని తెలిపారు. 2023 ఎన్నికల కన్నా ముందు తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరిచే విధంగా ఎమ్మెల్సీ కోదండరాం కృషి చేయాలని కోరారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్ ఏప్రిల్,28)

నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు ? ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



మెదక్/ కొల్చారం ఏప్రిల్ 28(అక్షరక లం):-

జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టలోని కలెక్టర్ ఛాంబర్ లో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు.... - మెదక్ ఆర్డిఓ రమాదేవి.......



మెదక్ /కొల్చారం ఏప్రిల్ 28(అక్షర కలం):-

జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు.మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తో పరిశీలించడం జరిగినది. అదే సమయంలో 12000 లీ. ఆయిల్ ట్యాంకర్ (8000-పెట్రోల్,4000-డీజిల్) రావడం జరిగింది.ప్రస్తుత పెట్రోల్ నిల్వ 29,232 లీ ఉన్నాయన్నారు ప్రస్తుత డీజిల్ నిల్వ 26,667 లీ. నిల్వ ఉన్నాయని, ప్రస్తుతం సరిపడా పెట్రోల్ మరియు డీజిల్ లభ్యత కలదు. కావున ఇట్టి విషయాన్ని వినియోగదారులు గమనించి కలత చెందే అవసరం లేదని కోరడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం మెదక్ మండలం రాజ్ పల్లి లోని పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగినది. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.



# ఖమ్మం అర్బన్ లో 'నో రేషన్' స్టాక్ బోర్డులు

- ఏ షాపుకు వెళ్లినా దర్శనం ఇలాంటి బోర్డులే దర్శనం
- బియ్యం కోసం నిత్యం ఎంఎల్ఎస్ పాయింట్ కు పరుగులు
- లారీలు, హమీలీల సమస్యతో షాపులకు చేరని బియ్యం
- పట్టించుకోని అధికారులు
- డీలర్లకు తలనొప్పిగా మారిన పోర్టబులిటీ విధానం
- షాపుల చుట్టూ తిరుగుతున్న లబ్దిదారులు
- పంపిణీకి ఇంకా ఒక్కరోజే గడువు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం అర్బన్ ఇందిరానగర్ కు చెందిన రమేశ్ ప్రభుత్వం మూడు నెలల బియ్యం ఒకేసారి ఇస్తుందని తెలుసుకొని స్థానిక రేషన్ షాపు వద్దకు రేషన్ కోసం వెళ్లాడు. తీరా అక్కడికి వెళ్లి షాపు గేటుకు ఉన్న "స్టాకు లేదు' బోర్డు రాసి చూసి అవాక్కయ్యాడు. రమేశ్ వెంటనే షాపుకు సంబందించిన బోర్డుపై ఉన్న డీలర్ ఫోన్ నెంబర్కు చేసి రేషన్ బియ్యం విషయమై అడిగాడు. అందుకు సదరు డీలర్ తన షాపులో స్టాకు లేదని.. మరెక్కడైనా స్టాకు ఉన్న షాపుకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాలంటూ సమాధానం ఇచ్చాడు. అందుకు క్రోపోద్రిక్తుడైన రమేశ్.. నా కార్డు నీ షాపు పరిధికి చెందినది. నీ షాపుకు వచ్చిన నా బియ్యం ఏమైనయ్. నేను ఎక్కడో షాపుకు వెళ్లి తెచ్చుకోవాల్సిన అవసరం ఏమిటి..? అంటూ డీలర్ పై మొండిగా వాగ్వాదానికి దిగాడు. సదరు డీలర్ రమేశ్ అడిగిన ప్రశ్నకు ఎం సమాదానం చెప్పాలో తెలియక నివ్వెరపోయాడు. రమేశ్ మాత్రం నా బియ్యం నాకు ఇవ్వకపోతే కుదరదు అంటూ హెచ్చరించి ఫోన్ కట్ చేశాడు. డీలర్ మాత్రం రమేశ్ బెదిరింపులకు



భయభ్రాంతులకు గురై .. షాపుకు మళ్లీ బియ్యం స్టాక్ వస్తుందో రాదో భయాందోళనకు గురౌతున్నాడు. ఇది ఖమ్మం లో ఒక్క ఇందిరానగర్ రేషన్ డీలరు ఎదురైన సమస్యనే కాదు. అర్బన్ పరిధిలో నో స్టాక్ లేదనే బోర్డులు తగిలించుకున్న ప్రతి డీలర్ ఎదురుకొంటున్న సమస్య. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన పోర్టబిలిటీ విధానం ప్రతినెలా డీలర్లకు తలనొప్పిని తెచ్చి పెడుతోంది. రేషన్ కార్డు కలిగిన వినియోగదారులు ఎవరైనా సరే ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకోవచ్చు అనే ఈ విధానం అనేక మంది. డీలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఈ విధానంతో ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోని డీలర్లకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురౌతున్నాయి. రేషన్ షాపుకు ఉన్న ఎలాట్మెంట్ కు మించి లబ్దిదారులు అధికంగా రేషన్ బియగణ కోసం పాపనకు వసుండటంతో సమాదానం చెప్పలేక అవసలకు గురౌతున్నారు. పోరబిలిటీ విదానం శుకారం ఎంతమంది కారు దారులు వచ్చినప్పటికీ డీలరు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండగా... పోర్టబిలిటీ విధానంలో రేషన్ డీలర్లకు చేరాల్సిన బియ్యం సరఫరాలో జాప్యం కారణంగా డీలర్లకు ఇబ్బందులు తలెత్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు పోర్టబిలిటీ ప్రకారం రేషన్ షాపులకు అవసరమైన బియ్యం పంపిణీ చేయడంలోనూ అధికారులు కోత విధిస్తుండటం వల్ల ఈ సమస్య ఎదురౌతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## డీలర్లకు తంటా తెచ్చిన 'వన్ రేషన్.. వన్ నేషన్' విధానం..

వన్ నేషన్.. వన్ రేషన్ విధానం పట్టణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లకు తంటాలను తెచ్చి పెడుతోంది. ఉపాది నిమిత్తం పల్లెల నుండి పట్టణాలకు వలసవచ్చి నివాసం ఉంటున్న పేదలు ఈ వన్ నేషన్.. వన్ రేషన్ విధానం ప్రకారం స్థానిక రేషన్ షాపులకు వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. డీలర్లు సైతం స్థానికేతరులు అనే దానికి అడ్డు చెప్పకుండా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ విధానంలో స్థానికేతరులు బియ్యం పంపిణీ మొదలవగానే రేషన్ షాపులకు వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. షాపు పరిధిలోని కార్డుదారులు మాత్రం మేము ఎప్పుడు వెళ్లినా మా బియ్యం మారే ఉంటాయనే మొండి నమ్మకంతో షాపు నిర్వహణ ఆఖరు తేదీల్లో వెళ్తున్నారు. కానీ ఆ సమయంలో షాపు పరిధిలోని కార్డు దారులకు షాపు వద్ద నో స్టాకు బోర్డులు ధర్శనం ఇస్తున్నాయి. దీనిపై సదరు డీలర్లకు, వినియోగదారులకు గత కొద్ది నెలలుగా వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. నా బియ్యం నాకు ఎందుకు పోయవు అంటూ కొందమంది వినియోగదారులు డీలర్లపై చేయి చేసుకున్న సందర్భాలూ ఉన్నాయి. అయితే ఈ వన్ నేషన్.. వన్ రేషన్ విధానం ద్వారా రేషన్ డీలర్లు వినియోగదారులకు బియ్యం పంపిణీ చేస్తుండగా.. ఆయా షాపులకు అవసరమైన బియ్యం సరఫరా చేయడంలో కొంత అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయనే విమర్శలు ఎదురౌతున్నాయి.

## - ఇంకా ఒక్కరోజే గడువు.. షాపులకు చేరని బియ్యం

మూడు నెలల బియ్యం పంపిణీకి ఇంకా ఒక్క రోజే గడువు ఉంది. కానీ ఖమ్మం అర్బన్ పరిధిలో అనేక షాపులకు ఎంఎల్ఎస్ పాయింట్ నుండి ఇంకా బియ్యం సరఫరా జరగాల్సి ఉంది. దీంతో రేషన్ షాపుల చుట్టూ వినియోగదారులు తిరుగుతుండటంతో డీలర్లు సరైన సమాదానం ఇవ్వలేక ఇబ్బందులకు గురౌతున్నారు. అసలు బియ్యం వస్తయే.. రావో కూడా తెలియని సందిగ్ధంలో రేషన్ డీలర్లు ఉన్నారు. గోదాముల్లో అధిక మొత్తంగా బియ్యం నిల్వలు ఉన్నాయని చెప్తున్న రేషన్ అధికారులు.. ఆ దిశగా పట్టణ ప్రాంతాలకు అవసరమైన రేషన్ కోటాను సరఫరా చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమౌతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం అర్బన్ పరిధిలోని రేషన్ డీలర్లు మాత్రం షాపుల వద్ద నో స్టాకు బోర్డులను పెట్టి, ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం కోసం నిత్యం పరుగులు పెడుతున్నారు. బియ్యం సరఫరా చేయకుంటే వినియోగదారులకు ఏం సమాదానం చెప్పాలనే భయాందోళనలో ఉన్నారు.

# ఇల్లందులో నూతన పాఠశాలకు అనుమతి లేదు.-----ఇల్లెందు ఎంఈఓ ఉమాశంకర్.



అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో నూతన పాఠశాలను ప్రారంభించేందుకు బర్లపెంట పాఠశాలలోని హెచ్ఎం "నో అబ్జెక్షన్ "సర్టిఫికెట్ను పొరపాటుగా ఇచ్చానని తనకు లిఖితపూర్వకంగా పేర్కొని సదరు "నో అబ్జెక్షన్" సర్టిఫికెట్ ను వెనక్కి తీసుకుంటున్నానని బర్ల పంట హెచ్ఎం తెలిపినట్టుగా ఇల్లందు ఎంఈఓ మాచర్ల ఉమాశంకర్ పేర్కొన్నారు. నూతన పాఠశాల ప్రారంభించే సందర్భంలో విద్యార్థి సంఘాలు నూతన పాఠశాలలకు అనుమతి ఇవ్వద్దని తద్వారా ప్రభుత్వ పాఠశాలల ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వస్తున్న విద్యార్థి సంఘాల అభ్యంతరాలపై వార్తల విషయమై ఇల్లెందు మండల విద్యాశాఖ అధికారి మాచర్ల ఉమా శంకర్ను అక్షర కలం ప్రతినిధి వివరాలను అడిగినప్పుడు ఎం ఈ ఓ వివరాలను తెలుపుతూ నూతన పాఠశాల ప్రారంభం చే విషయంలో" నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ను" పొందడంలో వచ్చిన విద్యార్థి సంఘాల అభ్యంతరాలపై ఇటీవల నూతన పాఠశాలను ప్రారంభించేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాల విషయంలో స్థానికులు, విద్యార్థి సంఘాలు అభ్యంతరం తెలుపుతూ ఉండడం మూలంగా ప్రస్తుతానికి నూతన పాఠశాలల కు అనుమతి లేదని ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి మాచర్ల ఉమాశంకర్ పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికఎమ్మెల్యేడా,,తెల్లం.వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం

దుమ్ముగూడెం మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలోముఖ్యఅతిథి గాపాల్గొన్నస్థానికఎమ్మెల్యేడాక్టర్ తెల్లం.వెంకట్రావు,మండలనాయకులు.దువ మ్మగూడెం మండలంలోని అరవై ఐదు కుటుంబాలకు అక్షరాల అరవై ఐదు లక్షల ఏడు వేల ఐదు వందల నలభై రూపాయల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.వెంకట్రావు,చేతులమీదగాసంబ ంధితలకుఅందజేయడంజరిగింది. ఎస్ టి.ముప్పై తొమ్మిది మంది.ఎస్ సి.పదకొండు మంది.బి సి.పదిహేను మంది మొత్తం.అరవై ఐదు మంది సభ్యులకు అందించడం జరిగినది ఎమ్మెల్యేమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర మారుమూల ప్రాంత ప్రజలకు అందిస్తున్నందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల.రేవంత్ రెడ్డి,కి ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు. భట్టి విక్రమార్క,కి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి.సీతక్క,కి రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగలేటి. శ్రీనివాస్ రెడ్డి,కి వ్యవసాయశాఖమంత్రి వర్యులు తుమ్మల.నాగేశ్వరరావు,కి, హృదయపూర్వకధన్యవాదాలుతెలియ ఁజేశారు.ఈకార్యక్రమంలోదువ మ్మగూడెం మండలం లో ముప్పై ఏడు పంచాయతీల సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధికారులు, మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,యూత్ నాయకులు,తదితరులుపాల్గొన్నా రు.

# 31వ డివిజన్ ప్రజలు ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలి

**31వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపు ఉపేందర్ (లక్కీ)**

**విజయవంతంగా వాసన్ ఐకేర్ ఉచిత కంటి, దంత వైద్య శిబిరం**

**300మందికి పైగా ఉచిత వైద్య సేవలు మందుల పంపిణీ**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం : 31వ డివిజన్లోని ప్రజలందరూ ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని 31వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపు ఉపేందర్ (లక్కీ) అన్నారు. ఖమ్మం నగరంలోని 31వ డివిజన్ పరిధిలో బోస్ సెంటర్ వద్ద మంగళవారం డివిజన్ ప్రజల ఆరోగ్యంతో కూడిన సంతోషంకోసం వాసన్ ఐకేర్ వారి సహకారంతో వల్లపు ఉపేందర్ ఉచిత కంటి, దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్యలు, దంత సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారు 300 మందికి పైబడి ఉచిత కంటి, దంత వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా 31వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపు ఉపేందర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం పట్ల ఉన్న బాధ్యతతో, సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల హృదయాలను హత్తుకుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారు ఈ శిబిరం ద్వారా ఎంతో ప్రయోజనం పొందారన్నారు. వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమాజానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు ఉపేందర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం అన్నారు. 3 టౌన్ ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తూ, సమాజంలో పరస్పర సహకారం, మానవీయ విలువలను మరింత బలపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, గీతరెడ్డి, బిక్షం, రమేష్, శ్రీనాథ్, ఉపేందర్, పప్పి, వీరబాబు, తానోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# రాగితీగ చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్టు :కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్

**అక్షర కలం/ వి ఎం బంజర :**

విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేసి రాగితీగ చోరీకి పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు.వియం.బంజర పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి వెల్లడించిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం వి.యం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బంది తో పెట్రోలింగ్ నిమిత్తం లంకసాగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా సత్తుపల్లి వైపు నుండి తిరువూరు వైపు రెండు మోటార్ సైకిళ్ల 1).ఆ్రా20ఖ 480, 2)ఆ్రా37ూవీ 3067 పై నలుగురు వ్యక్తులు వారి మధ్యలో సూపర్ సంచి మూటలు పెట్టుకొని అనుమానస్పదంగా వస్తున్న వారిని అపి తనిఖీ చేయగా రాగి తీగల కట్టలు ఉన్నట్లు గుర్తించి అదుపులో తీసుకుని విచారించినట్లు తెలిపారు. నిందితుల నుండి 200 కేజీల రాగి తీగ, రెండు వ్యవసాయ మోటర్లు, రెండు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. విచారణలో ప్రధాన నిందితుడైన చల్లా దశరథ రాజ్ అలియాస్ దశరథుడు అనే వ్యక్తి గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోనూ పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇండ్లలో దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపర్ వైర్ చోరీ కేసులలో 50కి పైగా కేసులలో నిందితుడని, పలుమార్లు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ అతడు ప్రవర్తన మార్చుకోకుండా అలాగే దొంగతనాలు చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండటంతో గతంలో అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో పీడీ యాక్ట్ అమలు




చేయడం జరిగిందని అన్నారు. పీడియాక్ట్ నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రవర్తన మార్చుకోకుండా 2025 సంవత్సరంలో ఫిబ్రవరి నెల నుండి తన అనుచరులు అయిన అల్లం శివ, ముల్లగిరి రామకృష్ణ, ముదరబోయిన ఏడుకొండల తో కలిసి ఒక గ్యాంగ్ ను ఏర్పాటు చేసుకుని వీరు సాయంత్రం సమయంలో వెళ్లి పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లను ఎంచుకొని రాత్రి అయిన తర్వాత మోటార్ సైకిల్ పై అక్కడికి వెళ్లి ట్రాన్స్ఫార్మర్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్ ను తొలగించి తమ వద్ద ఉన్న పనిముట్లతో ట్రాన్స్ఫార్మర్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాపర్ తీగలు తీసుకుని వెళ్లి అశ్వరావుపేట పట్టణంలో ఉన్న స్క్రాప్ షాప్ యజమానులైన నర్సుల గౌరీ, కాటిమంగారెడ్డి, పద్దం రవికుమార్, కొనకల్ల సత్యనారాయణ రావులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని తెలిపారు. మొత్తంగా 7 పోలీస్ స్టేషన్ పరిధిలో (45) ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపరు వైరు, రెండు ఎలక్ట్రికల్ మోటర్లు దొంగతనం చేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో అశ్వరావుపేట స్క్రాప్ షాపుల వద్ద పోలీసుల నిఘ పెరగడంతో ఈరోజు కాపర్ వైర్లు తిరువూరులో ఏదైనా షాపులలో విక్రయించేందుకు కాపర్ వైర్ బస్తాలను మోటార్ సైకిల్ పై పెట్టుకుని తిరువూరు వస్తుండగా లంకా సాగర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసు వారు పట్టుకున్నారు.నిందితులు ఫిబ్రవరి నెల 2025 సంవత్సరం నుండి ఇప్పటివరకు వియం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో (04) ట్రాన్స్ఫార్మర్లు, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో (8) ట్రాన్స్ఫార్మర్లు, వేంసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (8) ట్రాన్స్ఫార్మర్లు, 2 ఎలక్ట్రికల్ మోటర్లు, ఏన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో (21) ట్రాన్స్ఫార్మర్లు, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో (02) ట్రాన్స్ఫార్మర్లు, జంగారెడ్డిగూడెం పరిధిలో (01) ట్రాన్స్ఫార్మర్, కొయ్యలగూడెం పరిధిలో (01) ట్రాన్స్ఫారం, మొత్తంగా (07) పోలీస్ స్టేషన్ పరిధిలో (45) ట్రాన్స్ఫార్మర్ల నుండి కాపరు వైరు, రెండు ఎలక్ట్రికల్ మోటర్లు దొంగతనం చేయడం జరిగింది. నిందితులు పంటల సమయంలో ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్ దొంగతనం చేస్తూ రైతులకు తీవ్ర సౌకర్యం కల్పించడంతో పాటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీరిపై ౹ాణ ూాష్ నమోదు చేయడానికి సిఫార్సు చేయబడుతుందని తెలిపారు.

## బహుజన్ సమాజ్ పార్టీ హైదరాబాద్ పార్లమెంటరీ ఇన్చార్జ్‌గా ఆదారి రాజేశ్ :



**హైదరాబాద్ : ఏప్రిల్ 28, ( అక్షర కలం న్యూస్ ):**

బహుజన్ సమాజ్ పార్టీ హైదరాబాద్ పార్లమెంటరీ ఇన్చార్జ్ గా ఆదారి రాజేశ్ నియమితులయ్యారు. బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇబ్రహీం శేఖర్, మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామక్రృష్ణ లు కలసి ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆదారి రాజేశ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. 2004 లో ఆదారి రాజేశ్ ఆసీఫ్ నగర్ డివిజన్ బిఎస్పీ పార్టీ అధ్యక్షుడిగా తన రాజకీయ జివితాన్ని ప్రారంబించారు. ఆ తరువాత పార్టీకి సేవలు చేస్తు అంచెలంచేలుగా హైదరాబాద్ పార్టీ అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా కోనసాగాడు. ఈ సందర్భంగా ఆదారి రాజేశ్ మీడియాతో మాట్లాడుతూ, నా మీద నమ్మకం తో హైదరాబాద్ పార్లమెంటరీ ఇన్చార్జ్ గా భాద్యతను అప్పగించిన పార్టీ అధీష్టానానికి, రాష్ట్ర అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతానికి కృషీ చేస్తానన్నారు.

## హరిహర సుతునికి పంచామృత అభి షేకాలు...

**హాజరైన ఐక్య అయ్యప్ప గురు పీఠాల గురు స్వాములు**

**మహా అన్నదాన వితరణ, భక్తులకు మజ్జిగ పంపిణీ**



**అక్షర కలం/పినపాక.**

శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వారి జన్మదిన నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా అయ్యప్ప భక్త బృందం, ఐక్య అయ్యప్ప గురు పీఠా ల గురు స్వాముల ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్ లో స్వామి జన్మ దిన నక్షత్ర పూజలను మంగళవారం సతీష్ గురు స్వామీ ఆధ్వర్యంలో గురు స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో వేడుకగా అభిషేకం చేశారు. వేడుకల్లో భాగంగా స్వామి వారి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం హోమం, అష్టద్రవ్య ఫల అభిషేకం, అలం కరణ, పుష్పార్చన,పూజ కైంకర్యాలు నిర్వహించగా అయ్యప్ప భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి నామ స్మరణతో కనులవిందుగా అభిషేక కార్యక్రమం కొనసాగింది.స్వామియే శర ణం అయ్యప్ప.. శరణం శరణం అయ్య ప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ప్రాంగ ణమంతా మార్మోగింది. ఈ మహోత్సవా నికి పెద్దఎత్తున వివిధ అయ్యప్ప పీఠాల కు చెందిన గురు స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో ప్రాంగ ణమంత ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు, ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం మజ్జిగ ప్యాకె ట్లను పంపిణీ చేశారు. ఈ పూజా వేడుకలలో సమితి సింగారం సర్పంచ్, ఉప సర్పంచ్ కలిబోయిన మాధ వరావు, సురేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గురు స్వామి మాట్లాడుతూ, స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ప్రతినెల అయ్యప్ప జన్మదిన నక్షత్రం రోజున ప్రతి గురుపీఠం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈనెల అశోక్ నగర్ లో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చీఫ్ పీఆర్వో మధుకు టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నివాళి.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చీఫ్ పీఆర్వో మారబోయిన మధు హఠాన్మరణం పట్ల టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మంగళవారం మిర్యాలగూడలో జరిగిన మధు అంత్యక్రియలకు యూనియన్ నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. జర్నలిస్టుగా మధు వివిధ దినపత్రికలలో చేసిన రచనలను, ఆయన వృత్తి నైపుణ్యాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. మధు మరణంతో జర్నలిస్ట్ లోకం ఒక మంచి అనుభవం ఉన్న మిత్రుడిని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మధు కుటుంబ సభ్యులను కలిసి, వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.



## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

**ఎంపీ రవిచంద్ర కు పెట్రోలియం డీలర్ల కృతజ్ఞత**

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారులకు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

## మల్కాపూర్ లో ఘనంగా శ్రీ పార్వతీ మరకత రాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..**




కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతీ మరకత రాజేశ్వర స్వామి ఆలయ దివ్య ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో మంగళవారం ఆవాహిత దేవతాపూజ ఆవాహిత దేవత హననము అష్టోత్తర శత గణపత్య ద్వర శీర్ష పారాయణం విశేష మోదక హోమం జలాధివాసం క్షీరాధివాసం సంకీర్తనం ప్రవచనం విశేష పూజనము మొదలగు పూజా కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ భక్త బృందం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌లో డి.ఎస్.పి ఆకస్మిక తనిఖీ

### భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి -- ప్రజలకు మర్యాదపూర్వక సేవలే ప్రథమ కర్తవ్యం

**మహమ్మదాబాద్ . ఏప్రిల్ 28.అక్షర కలం ;**

మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ నిర్వహణ, పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌లోని అన్ని విభాగాలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. స్టేషన్‌లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై వివరాలు




అడిగి తెలుసుకున్న ఆయన, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, రికార్డు నిర్వహణ, కేసుల పురోగతి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సమయానికి నమోదు చేసి, విచారణలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన డి.ఎస్.పి, ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సూచించారు. స్వచ్ఛతే సేవలో భాగమని గుర్తు చేస్తూ, కార్యాలయాన్ని ఆదర్శంగా నిలపాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడిని గౌరవంగా, సహనంతో ఎదుర్కోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయిస్తారని గుర్తుచేస్తూ, వారికి తక్షణ స్పందన ఇవ్వడం పోలీసుల బాధ్యత అని చెప్పారు. ఫిర్యాదుల స్వీకరణలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. పోలీసులపై ప్రజల విశ్వాసమే శాఖకు బలం అని పేర్కొన్న డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, బాధ్యతాయుత సేవల ద్వారా ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధత పాటిస్తూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక లాంటిది

**.. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**నాంపల్లి లో జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణా శిబిరం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**






కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో "సమర్ధ శిక్షణ శిబిరం" ఘనంగా నిర్వహించారు.పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు.ఈ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ మరియు సేవా దృక్పథంపై ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం,రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు పార్టీ సంస్థాగత బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ శిక్షణా శిబిరం లో చర్చించడం సంతోషకరం అన్నారుటీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక వంటిదని, కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.క్షేత్రస్థాయిలో నాయకత్వ లక్షణాలను ఎలా పెంపొందించుకోవాలనే అంశంపై ఈ శిబిరం లో వక్తలు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులతో పాటు, పలువురు సీనియర్ నాయకులు మరియు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది మంది సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955